# సర్వే డేటా ఎంట్రీ కీలకం



2లో...

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క**

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త నవంబర్ 24 : ఆదివారం ఉదయం ఆయన జార్ఖండ్ రాజధాని రాంచి నుండి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చివరి దశకు చేరుకుందని, ఇక డేటా ఎంట్రీ పై దృష్టి సారించాలని, ముఖ్యంగా పూర్తి నాణ్యతతో డేటా ఎంట్రీ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.


నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 25, నవంబర్ 2024 16 పేజీలు


# కాలనాగుల్లా కాటేస్తున్న కరెంటు తీగలు

- దండెం తీగలా వేలాడుతున్న లూజ్‌లైన్‌లు
- ఏ.బీ స్విచ్‌లు లేకుండా విద్యుత్ సరఫరా
- గాలిలో కలుస్తున్న రైతుల నిండు ప్రాణాలు
- మీనామేషాలు లెక్కిస్తున్న అధికార యంత్రాంగం
- బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్ళదీస్తున్న పల్లెప్రజానీకం

భువనగిరి, ప్రభాతవార్త : దండెం తీగల్లా వేలాడుతున్న విద్యుత్ తీగలు. ఏ.బి. స్విచ్‌లు లేక విద్యుత్ సరఫరాతో ఉప్పుడు ఏ ఉపద్రవం ముంచుకొస్తుందోనంటూ గ్రామీణ ప్రాంతాల్లోని వ్యవసాయ రైతాంగం కాలం వెళ్ళదీస్తున్నారు. కాలనాగుల్లా కరెంటు తీగలు వేలాడుతుండడంతో నిండు ప్రాణాలు గాలిలో కలిసి అనేక కుటుంబాలు రోడ్డున పడి బావురమంటున్న కన్నీళ్ల వెదల నడుమ కొట్టుమిట్టాడుతున్నా కరెంటు అధికారుల నుంచి కనికరం కరువు అవుతుందన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. జిల్లా పరిధిలోని కొన్ని మండలాల్లో ఏ.బి. స్విచ్‌లు లేకుండానే ట్రాన్స్‌ఫార్మర్‌ల నుంచి నేరుగా విద్యుత్ పంప్ సెట్లకు విద్యుత్ సరఫరా జరుగుతుంది. ఏ మాత్రం సాంకేతిక సమస్య నెలకొన్నా సబ్‌స్టేషన్‌లలో ఎల్‌సీ తీసుకోవాల్సిన పరిస్థితి దాపురించింది.




2 లో..


# అమలుకు నోచని భోజన పథకం

- ముందుకు సాగని గత ప్రభుత్వ హామీ
- విద్యార్థుల సంఖ్య పెంపుకు దోహదం
- స్పందించని ప్రభుత్వం
- ఎదురుచూస్తున్న విద్యార్థులు
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 42 పభుత్వ జూనియర్ కళాశాలలు



ప్రభాతవార్త, సూర్యాపేట : ప్రాథమిక, ఉన్నత విద్య అభివృద్ధికి ప్రభుత్వము ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. పాఠశాలల్లో, కళాశాలలో సౌకర్యాల మెరుగుకు చర్యలు తీసుకుంటుంది. పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టి విద్యార్థుల సంఖ్య పెంపుకు కృషి చేస్తుంది. ప్రభుత్వ విద్యారంగా బలోపేతంపై దృష్టి సారించి వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తున్న సంగతి తెలిసిందే.


2 లో..


## మూసీ ప్రక్షాళనతో ఉమ్మడి నల్లగొండ జిల్లాకు సాగు, తాగునీరు

- అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోపే అభివృద్ధి, సంక్షేమంపై నజర్
- జనవరి చివరి వరకు పూర్తి స్థాయిలో రుణమాఫీ
- కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 50 వేల ఉద్యోగాల నియామకం
- త్వరలో హుజూర్‌నగర్, కోదాడకు రైల్వే లైన్ల ఏర్పాటు




2లో


హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 24 ప్రభాతవార్త: మూసీ ప్రక్షాళనతో ప్రభుత్వం తీసుకుంటున్న ఆక్రమణల తొలగింపు చర్యల వల్ల ఉమ్మడి నల్లగొండ జిల్లాకు సాగు, తాగునీరు సమృద్ధిగా అందించే ప్రయత్నం చేస్తున్నామని భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లోని కౌండిన్య ఫంక్షన్ హాల్‌లో జరిగిన ప్రజా పరిపాలన విజయోత్సవ సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే అభివృద్ధి, సంక్షేమంపై నజర్ పెట్టినట్లు ఆయన పేర్కొన్నారు.

# అమలుకు నోచని భోజన పథకం

మొదటి పేజి తురువాయి..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం సత్ఫలితాలు ఇస్తున్న నేపధ్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కూడా భోజన పథకాన్ని అమలు చేస్తే ప్రయోజనం కలగనుంది. గత ప్రభుత్వము ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తామని ఇచ్చిన హా మీ ఆచరణలో సాధ్యం కాలేదు. ఈ లోపు ప్రభుత్వము మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం అయినా కళాశాలలో భోజన పథకాన్ని అమలు చేస్తే బాగుంటుందని విద్యార్థులు, లెక్చరర్లు అభిప్రాయపడుతున్నారు. గత ప్రభుత్వము పట్టించుకోకపోయినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం అయినా స్పందిస్తే పేద విద్యార్థులకు న్యాయం జరుగుతుంది. జూనియర్ కళాశాలలో ఎక్కువ శాతం పేద విద్యార్థులు చదువుకుంటున్నారు. ఉదయం కళాశాలకు వచ్చి సాయంత్రం వరకు ఉండాలంటే విద్యార్థులు మధ్యాహ్నము పస్తులు ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ జూనియర్ కళాశాలలను పరిశీలిస్తే 90 మంది పేద విద్యార్థులు చదువుకుంటున్న సంగతి అందరికీ తెలిసిందే. ఈ క్రమంలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తే విద్యార్థుల సంఖ్య, హాజరు శాతము పెరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 42జూనియర్ కళాశాలలు ఉన్నాయి. నల్గొండ జిల్లాలో 22 జూనియర్ కళాశాల లు, సూర్యాపేట జిల్లాలో 8, యాదాద్రి భువనగిరి జిల్లాలో 12 జూనియర్ కళాశాల ఉన్నాయి.అధిక శాతం మంది పేద విద్యార్థులు కళాశాలలు ఉన్న చుట్టుపక్కల ప్రాంతాల నుంచి రోజు వెళ్లి వస్తుంటారు. కళాశాలకు వచ్చే ముందు భోజనం బాక్సులు తెచ్చుకోరు. సాయంత్రం వరకు ఖాళీ కడుపుతో ఉండి తిరిగి కళాశాల సమయం ముగిసిన తర్వాత ఇంటికి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో ఆకలితో విద్యార్థు లు ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని కళాశాలలో మెరుగైన ఫలితాల సాధనకు గాను ప్రత్యేక తరగతులు కూడా నిర్వహిస్తున్నారు. ఎంసెట్ కోచింగ్ కూడా ఇస్తున్నారు. ఈ క్రమంలో మధ్యాహ్న భోజన పథక అమలు అవసరం అంటున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఏమి తినకుండా ఉండడంతో విద్యార్థులు ఏకాగ్రతతో పాఠాలు వినని పరిస్థితి నెలకొంది. చదువుపై ప్రత్యేక దృష్టి సారించలేకపోతున్నారు. కొందరు విద్యార్థులు ఆకలికి తట్టుకోలేక నిరసించి పోతున్నారు. ఓపిక లేక ఇంటి ముఖం పడుతున్నారు. దాతలు ముందుకు వస్తే మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అమలు చేయవచ్చు. కళాశాలల ప్రిన్సిపల్స్, లెక్చరర్లు దాతలను కలిసి మాట్లాడితే కొంత మేరకు ప్రయోజనము కలిగే అవకాశాలు లేకపోలేదు. దాతలు ముందుకు రాకుండా ప్రభుత్వం కూడా భోజన పథకాన్ని కళాశాలలో అమలు చేయడం ప్రశ్నార్థకంగానే ఉంది. ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం కూడా కళాశాలలో భోజన పథకాన్ని అమలు చేయడము కష్ట సాధ్యమే. దాతలు ముందుకొస్తే తప్ప భోజనం పథకము ముందుకు సాగదు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెరగాలంటే ప్రభుత్వము చొరవ తీసుకోవాల్సి ఉంటుంది. సూర్యాపేట జిల్లాలో 8 జూనియర్ కళాశాలలున్నాయి. సూర్యాపేట, కోదాడ, హుజూర్నగర్, నేరేడుచర్ల, నడిగూడెం, నిమ్మికల్, తుంగతుర్తి, తొండ తిరుమలగిరిలో జూనియర్ కళాశాల లు ఉన్నాయి. ఆయా కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థులు 1,437 మంది ఉన్నారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 1,413 మంది ఉన్నారు. 8 కళాశాలల్లో 2,850 మంది విద్యార్థులు ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. వీరంతా పేద విద్యార్థులు. ప్రైవేటు కళాశాలలో చేరి చదువుకునే ఆర్థిక స్తోమత లేక ప్రభుత్వ కళాశాలలో చేరి చదువును కొనసాగిస్తున్నారు. విద్యార్థులు తమ తమ గ్రామాల నుండి కళాశాలకు చేరుకోవాలంటే సరైన రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారు. కొందరు సైకిళ్లపై కళాశాలలకు వచ్చి వెళ్తున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు కళాశాలలో ఉండాలంటే పేద విద్యార్థులకు ఇబ్బందిగా మారింది. మధ్యాహ్నం భోజనం చేయకుండా పస్తులు ఉంటున్నారు. గత మూడు నాలుగు సంవత్సరాలుగా జూనియర్ కళాశాలలో సాయంత్ర సమయంలో ఎంసెట్ కోచింగ్ కూడా ఇస్తున్నారు. విద్యార్థులు ఉండలేక కోచింగ్ కు ఎగనామం పెట్టి ఇంటి మొహం పడుతున్నారు. దీంతో కళాశాలలో ఎంసెట్ కోచింగ్ లక్ష్యం నెరవేరేని పరిస్థితి నెలకొంది. ప్రభుత్వము ఈ విషయంలో ఆలోచన చేసి జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తే కళాశాల లు బలోపేతం అవుతాయి తద్వారా విద్యార్థుల సంఖ్య కూడా పెరుగుతుంది. ప్రభుత్వ కళాశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువగానే ఉంటుంది. దాతలు ముందుకొస్తే మధ్యాహ్న భోజనం ఒక్క పూట సమర్థవంతంగా అమలు చేయవచ్చు. ప్రభుత్వము ఉత్తర్వులు జారీ చేస్తే అధికారులు పథకాన్ని అమలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు.

# కాలనాగుల్లా కాటేస్తున్న కరెంటు తీగలు

మొదటి పేజి తురువాయి..

జిల్లా పరిధిలోని కొన్ని మండలాల్లో ఏ.బీ. స్విచ్‌లు లేకుండానే ట్రాన్స్‌ఫార్మర్‌ల నుంచి నేరుగా విద్యుత్ పంప్ సెట్లకు విద్యుత్ సరఫరా జరుగుతుంది. ఏ మాత్రం సాంకేతిక సమస్య నెలకొన్నా సబ్‌స్టేషన్‌లలో ఎల్సీ తీసుకోవాల్సిన పరిస్థితి దాపురించింది. తరుచూ ట్రాన్స్‌ఫార్మర్ ట్రిప్ అవుతున్నా, విద్యుత్ పంపుసెట్లకు వెళ్ళే వైర్లు తెగిపడినా ఎల్సీ ఇవ్వకపోతుండడంతో అరచేతిలో ప్రాణాలను పెట్టుకుని అన్నదాతలే విద్యుత్ మరమ్మత్తులు చేసుకుంటుండడంతో ప్రమాదవశాత్తు విద్యుత్ ప్రమాదాలకు గురై జిల్లాలో అనేకమంది రైతుల నుండు ప్రాణాలు గాలిలో కలిసిన సంఘటనలు కోకొల్లలుగా ఉన్నాయి. దశాబ్దాల తరబడి కింద విద్యుత్ సరఫరా తీసుకెళ్ళిన వైర్లు దండెం తీగల్లా వేలాడుతూ చేతులెత్తితే అందే ఎత్తులోనే విద్యుత్ వైర్‌లో ఉన్న అటువైపు కన్నెత్తి చూసే అధికారులే కరువయ్యారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 220/132 సబ్‌స్టేషన్ ఒకటి ఉండగా, 132/33కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లు 6 ఉండగా, 33/11 కే.వీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లు 96 ఉన్నట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. వీటి నుంచి జిల్లాలో రూ.4,44,84 మంది వినియోగదారులకు విద్యుత్ సరఫరా జరుగుతుంది. 2016 నుంచి నవంబర్ 23 మధ్యకాలంలో యాదాద్రి భువనగిరి జిల్లాలో 122 మంది రైతులు ప్రాణాలను కోల్పోగా 350 మూగజీవాలు చనిపోయినట్లు ట్రాన్స్‌కో ఉన్నతాధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఇందులో 99 మంది రైతులకు ట్రాన్స్ కో శాఖ నుంచి ఎక్స్‌గ్రేషియా సహాయం అందినప్పటికి మరో 23 మందికి పరిహారం అందాల్సి ఉంది. అలాగే 237 మూగజీవాలకు పరిహారం అందించినా మరో 113 మూగజీవాలకు పరిహారం దక్కాల్సి ఉంది. విద్యుత్ ప్రమాదంలో బలైన రైతు కుటుంబాలు పరిహారం కోసం అధికారుల చుట్టూ తిరిగినా ప్రయోజనం లేకుండా పోతుందని మృతుల కుటుంబసభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత సంవత్సరం సెప్టెంబర్‌లో వలిగొండ మండలం నాగారం గ్రామంలో బండ అంజయ్య, జంగమ్మ అనే దంపతులు విద్యుత్ ప్రమాదానికి గురై అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయారు. దీంతో వారి కుటుంబం రోడ్డున పడ్డట్లు అయింది. గుండాల మండలం పెద్దపడిశాల రావుల మల్లేశం, వస్తాకొండూర్ గ్రామంలో సుంకర మల్లేష్, సుద్దాల గ్రామంలో మబ్బు రాములు, సీతారాంపురం గ్రామంలో ఇందిరాల పద్మ అనే వ్యక్తులు విద్యుత్ ప్రమాదానికి గురై నిండు ప్రాణాలను కోల్పోయారు. ఇదే పరిస్థితి భువనగిరి మండలం బస్వాపురం గ్రామంలో మర్రిశంకర్, మోటకొండూర్ మండలం కాటాపెల్లి గ్రామంలో గంధమల్లరాణి, శివరాత్రి గౌరమ్మలు విద్యుత్ షాక్‌తో చనిపోగా, ఆలేరు మండలం గొలనుకొండలో ఏకంగా విద్యుత్ శాఖలో పనిచేసే లైన్‌మెన్ మెండగుజ్జల సోమయ్య, రేణుకుంటలో మరోలైన్‌మెన్ రామ్‌సింగ్ విద్యుత్ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు సైతం లేకపోలేదు. ఏ.బీ. స్విచ్‌లు లేక ఒకవైపు దండెం తీగల్లా వేలాడుతూ కాలసర్పంలా కాటేస్తున్న కరెంటు అధికారుల మనస్సు మాత్రం కరగడం లేదు. ప్రభుత్వాలు ఎన్ని మారుతున్నా అన్నదాతల కరెంటు సమస్యలు మాత్రం యాదాద్రి భువనగిరి జిల్లాలో మాత్రం మారడం లేదు. ప్రధానంగా జిల్లా పరిధిలోని గుండాల, అడ్డగూడూరు, మోత్కూరు, ఆత్మకూరు (ఎం), వలిగొండ, రామన్నపేట, ఆలేరు,మోటకొండూర్ తదితర మండలాల్లో ఏ.బీ స్విచ్‌లు లేక దశాబ్దాల తరబడి నుంచి నేరుగా పంప్‌సెట్లకు విద్యుత్ సరఫరా జరుగుతూ తరుచూ విద్యుత్ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాల్సిన ట్రాన్స్‌కో అధికారులు నిధుల లేమీతో శాశ్వత సమస్యకు పరిష్కారం చూపడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. ప్రతి సంవత్సరం భద్రతా వారోత్సవాలు నిర్వహించి భరోసా నింపుతున్నట్లు ట్రాన్స్ కో అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నా క్షేత్రస్థాయిలో మాత్రం విద్యుత్ సమస్యలు పల్లె ప్రజానీకాన్ని కాలనాగుల్లా ప్రాణాలు తీస్తున్నా సమస్యలు మాత్రం రోజురోజుకు పెరుగుతున్నాయే తప్ప తీరడం లేదు. ఇటీవల విధుల్లో చేరిన ట్రాన్స్‌కో సూపరింటెడెంట్ ఆఫ్ ఇంజనీర్ జిల్లాలో నెలకొన్న విద్యుత్ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి క్షేత్రస్థాయిలో నెలకొన్న సమస్యలపై నివేదిక తెప్పించుకునే పనిలో నిమగ్నమయ్యారు. ట్రాన్స్ ఎస్ఈ లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్ర స్థాయిలోని ట్రాన్స్ శాఖ నుంచి నిధులు మంజూరు అయితే తప్ప గాలిలో కలుస్తున్న నిండు ప్రాణాలను క్షేత్రస్థాయిలో అడ్డుకట్ట వేయలేని పరిస్థితి దాపురించింది.



## కుటుంబ సర్వే వివరాల డేటా
# జాగ్రత్తగా ఎంట్రీ చేయాలి

మొదటి పేజి తురువాయి..



సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చివరి దశకు చేరుకుందని,ఇక డేటా ఎంట్రీ పై దృష్టి సారించాలని, ముఖ్యంగా పూర్తి నాణ్యత తో డేటా ఎంట్రీ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రభుత్వం ఈ అంశంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించిందని తెలిపారు. పట్టణ ప్రాంతాలలో డోర్ లాక్, ఇతర కారణాల వల్ల ప్రజలు ఇళ్ల వద్ద అందుబాటులో లేనట్లయితే ఫోన్ ద్వారా వివరాలు సేకరించి అలాంటి సర్వే వివరాలను క్రమబద్ధీకరించుకోవాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో సైతం వలస వెళ్లిన వారి వివరాల నమోదు పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. ఇటీవల కొన్ని వసతి గృహాలు, పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఫుడ్ పాయిజన్ సమస్యలు తమ దృష్టికి వస్తున్నాయని, ఇలాంటి సమస్యలు తలెత్తకుండా పాఠశాలలు, వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో పరిశుభ్రత తో పాటు, ఆహారంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, ఎక్కడ ఆహారం కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని, ఫుడ్ పాయిజన్ వల్ల విద్యార్థులు అనారోగ్యానికి గురి కాకుండా చూడాలని ,ఈ విషయంపై త్వరలోనే సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించనున్నట్లు ఉపముఖ్యమంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఈ జిల్లా మేనేజర్ దుర్గారావు, సిపిఓ వెంకటేశ్వర్లు,తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

## మూసీ ప్రక్షాళనతో
# ఉమ్మడి నల్లగొండ జిల్లాకు సాగు, తాగునీరు

మొదటి పేజి తురువాయి..

సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లోని కౌండిన్య ఫంక్షన్ హాల్‌లో జరిగిన ప్రజా పరిపాలన విజయోత్సవ సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే అభివృద్ధి, సంక్షేమంపై నజర్ పెట్టినట్లు ఆయన పేరొ్కన్నారు. సాగర్ ఎడమ కాలువ కింద భూములకు రెండు పంటలకు నీళ్లు అందించి రైతు సంక్షేమం కోసం కృషి చేస్తామన్నారు. జన వరి చివరి నాటికి పూర్తిస్థాయిలో రుణమాఫీ చేస్తామన్నారు. యావత్ భారతదేశంలోనే ఎక్కడాలేని విధంగా తెలంగాణ ప్రభుత్వం అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించిందని అన్నారు. తెలంగాణ ధాన్యం దిగుబడిలో 66.7 లక్షల ఎకరాల్లో 40 లక్షల రైతాంగం రికార్డు స్థాయిలో ధాన్యం పండించారని ఇది దేశ చరిత్రలోనే గొప్ప రికార్డ అన్నారు. రైతుల వద్ద ధాన్య ం కొనుగోలు కోసం ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని చివరి గింజ వరకు కొనుగోలు చేసి రైతులను ఆదుకుంటామన్నారు. జనవరి 10 వరకు కొనుగోలు కేంద్రాలు పని చేస్తాయని, రైతులు కొనుగోలు కేంద్రాల్లో ధాన ్యం అమ్మి రూ.500ల బోనస్ పొం దాలన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పెండింగ్ ప్రాజెక్టులను, దెబ్బతిన్న కాలువలను పట్టించుకోలేదని నీటిపారుదలశాఖను భ్రష్టు పట్టించారని విమర్శించారు. కోదాడ, హుజూర్‌నగర్ డివిజన్‌లో ప్రభుత్వం నిర్వహించే అనేక లిఫ్టులను గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసి రైతులను మోసం చేసిందన్నారు. నీటి లభ్యత ఉ న్న చోట్ల లిఫ్టులను ఏర్పాటు చేయడంతోపాటు సాగర్ కాలువలను ఆధునీకరణ చేసి చివరి భూములకు నీరందించి రైతులను ఆదుకుంటామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 10 నెలల్లో 50వేల ఉద్యోగాలను భర్తీ చేయడం జరిగిందన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో తెలంగాణలో కులగణనకు శ్రీకారం చుట్టా మని అన్ని వర్గాల సంక్షేమం కోసం కులగణన అవసరమన్నారు. సుప్రీంకోర్టు తీర్పు అనుసరించి ఎస్సీ వర్గీకరణ విషయంలో నియమించిన కమీషన్ తుది నివేదిక రాగానే వర్గీకరణ అమలు చేస్తామన్నారు. హుజూర్‌నగర్, కోదాడలో త్వరలో రైల్వే లైన్ పనులు ప్రారంభించి తొందరలో రైలుమార్గం అమల్లోకి వచ్చేలా కృషి చేస్తు న్నామన్నారు. విద్యాభివృద్ధి కోసం కోదాడ, హుజూర్‌నగర్, తుంగతుర్తి నియోజకవర్గాల్లో ఇంటర్‌నెట్‌ను, ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ప్రారంభిస్తున్నామని రూ.300 కోట్లతో ఒక్కొక్క పాఠశాలను త్వరలోనే పూర్తి చేసి ఎస్సీ, ఎస్టీ, బిసిలతో పాటు పేద ఓసి విద్యార్దులకు నాణ్యమైన విద్యాబోధనకు శ్రీకారం చుడతామన్నారు. కాం గ్రెస్ ప్రభుత్వం చేస్తున ్న అభివృద్ధిని తట్టుకోలేక ప్రతిపక్షాలు కల్లబొల్లి మాటలతో విమర్శలు గుప్పిస్తున్నారని ప్రజలు వాటిని నమ్మే పరిస్థితుల్లో లేరని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి పథకాలను ప్రజలందరికీ వివరించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్య క్ర మంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎమ్మెల్యేలు ఉత్తమ్ పద్మావతిరెడ్డి, మందుల సామేల్, రాష్ట్ర టూరిజం కారో ్పరేషన్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు, ఆర్డీవో శ్రీనివాసులు, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు వంగవీటి రామారా వు, మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, జిల్లా ఎక్సై ్జ్ అధికారి లక్ష్మణ్‌నాయక్, కౌన్సిలర్లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# మోడీ ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

: నారీ ఐలయ్య

**హాలియా ప్రమాద వార్త నవంబర్ 24:** మోడీ ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారీ ఐలయ్య పిలుపు నిచ్చారు. ఆది వారం అనుమల మండల ఎనిమిదవ మహాసభలు మండల కేంద్రంలో నిర్వహించారు. మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ 5 కోట్ల 80 లక్షల మంది ఇపుడు రేషన్ కార్డులు కలిగిన లబ్ధిదారులను రెండు కోట్ల రేషన్ కార్డును కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. ఇది దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చర్యను తమ సంఘం తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. కోట్ల మంది వలసలు వెళ్తున్న ఈ తరుణంలో వాటిని ప్రభుత్వం పట్టించుకోకుండా రద్దు చేయడం దారుణమని అన్నారు. లక్ష మంది కూలీలకు ఆదార్ కార్డులు లేవు. వెయ్యిల కిలోమీటర్ల దూరంలో ఇళ్లు వదిలి వలసలు పోవి పనులు చేస్తున్నారు . ఇపుడు అలాంటి వారి పేర్లు, కార్డు లు రద్దు చేశారన్నారు. ఆధార్ ప్రామాణికంగా తీసుకోవద్దని స్వయాన సుప్రీంకోర్టు ఇచ్చిన




తీర్పును సైతం బిజెపి అమలు జరపలేదని, రాజ్యాంగ ఉల్లనకు పాల్పడుతుందని వారు విమర్శించారు. పేదలకు ఉపయోగపడే సంక్షేమ పదాలకు పథకాలకు ప్రామాణికంగా ఉన్న రేషన్ కార్డును తీసివేయడం అంటే పేదరికాన్ని, దారిద్యాన్ని పెంచే విధానాలు కావా? అని వారు ప్రశ్నించారు. దీనివలన ఆకలి బాధలు, ఆత్మహత్యలు పెరుగుతాయని అన్నారు. పేదరిక నిర్మూలన కోసం పనిచేస్తామని చెప్పిన బిజెపి పేదలను నిర్మూలించే విధానాలను అమలు జరుపుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే జాతీయ గ్రామీణ ఉపాధి లో 6 కోట్ల మంది ఉపాధి కార్డు లు రద్దు చేశారు. హామీ చట్టం ప్రకారం పని అడిగిన వారికి అందరికీ ఇవ్వాలని చట్టం చెపుతుంటే ఉపాధి నిధులు తగ్గించడం, ఆరు కోట్ల ఉపాధికార్డులు రద్దుచేసి నిధులు తగ్గించేటటువంటి పని బిజెపి ప్రభుత్వం చేస్తుందని, అంటే పేదలకు సంక్షేమ పథకాలు అందకుండా చేయడ మేనని అన్నారు. మూడవసారి అధికారం లోకి వచ్చిన తర్వాత పేదలను కొట్టి పెద్దలకు పెట్టే విధానాలను మరింత పెంచిందనీ, ప్రజా వ్యతిరేక విధానాలను శరవేగంగా అమలు జరుపుతుందని ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళన సిద్ధం కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కత్తి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కూన్ రెడ్డి నాగిరెడ్డి చిన్నపాక లక్ష్మీనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి సత్తయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నరేష్, శంకర్, డివిజన్ కార్యదర్శి రమేష్, నాయకులు కారంపూడి ధనమ్మ , పొదిళ్ల వెంకన్న, ఆవుల రామిరెడ్డి, సిహెచ్ అశోక్, రేబెల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# చొక్కారపు విజయ్ కుమార్ నియామకం పట్ల హర్షం

*హాలియా ప్రభాతవార్త నవంబర్ 24:*



హైదరాబాదులో ఆదివారం నిర్వహించిన పి ఆర్ టి టి ఎస్ సమావేశంలో పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగిళి శ్రీపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పులగం దామోదర రెడ్డిలు పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ గా నాగార్జునసాగర్ కు చెందిన చొక్కారపు విజయకుమార్ నియమించడం పట్ల అనుముల మండల పిఆర్టియు టిఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విజయకుమార్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో ముఖ్య సలహాదారు గుండా కృష్ణమూర్తి, అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు మంచికంటి మధు, చెన్ను వెంకటరెడ్డి, రాష్ట్ర, జిల్లా బాధ్యులు కొల్లి శ్రీనివాస రెడ్డి, ముదుసు ప్రకాశ్, మందా సైదులు రావు గౌతమ్, నెమలి వెంకటరెడ్డి, వడ్త్యా నోవా, పెనుగొండ సుబ్బారావు, డాక్టర్ ఉమ్మారెడ్డి, పాంపాటి అరవింద్ కుమార్, ఎ.శైలజా, సిహెచ్ వెంకటరెడ్డి, ఎం.లోక్ నాథ్, కె.విజయలక్ష్మీ, కె.విజయ పాల్ రెడ్డి, శివప్రసాద్, డి.సత్యావతి, కె.హరివర్ధన్, బి.దివ్యలక్ష్మీ, భాగ్యశ్రీ తదితరులు ఉన్నారు.

# రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలకు ఆకాంక్ష విద్యార్థి ఎంపిక

*హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 24:*



హాలియా మున్సిపాలిటీ పరిధిలో ఆకాంక్ష హై స్కూల్లో చదువుతున్న విద్యార్థి శి. అరవింద్ ఈనెల 23, 24, 25న తెలంగాణ రాష్ట్ర స్థాయి 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగే మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న నెట్ బాల్ పోటీలలో పాల్గొంటు న్నాడు. విద్యార్థిని కరస్పాండెంట్ మేడేపల్లి మోహన్ రావు, ప్రిన్సిపాల్ మోదల రవీందర్, డైరెక్టర్ ఉన్నం శ్రీను బాబు, వ్యాయామ ఉపాధ్యాయుడు ఆవుల చంద్రశేఖర్ యాదవ్ , ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# పిఆర్‌టీయూ సోషల్ మీడియా కన్వీనర్‌గా విజయ్‌కుమార్



**రామన్నపేట, నవంబరు24 ప్రభాతవార్త** ప్రోగ్రెసివ్ రికగ్నైస్ట్ టీచర్స్ యూనియన్ (పి.ఆర్.టీ.యూ) రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్‌గా మండలంలోని జనంపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాద్యా యులుగా పనిచేస్తున్న చొక్కారపు విజయ్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్ని కయ్యారు. ఈ మేరకు ఆదివారం సంఘం రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పుల్గం దామోదర్‌రెడ్డిలు ఉత్తర్వులు అందించినట్లు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ రాబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పింగిలి శ్రీనివాస్‌రెడ్డి వంగా మహేంధర్‌రెడ్డిలు పోటీ చేయనున్నట్లు వారి గెలుపుకోసం ఉపాధ్యాయ సంఘాలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతీ ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# అక్రమంగా ఇసుకను తరలిస్తున్న లారీ పట్టివేత

*కోదాడ నవంబర్ 24 ప్రభాతవార్త:*



ఆంధ్ర ప్రాంతం నుండి కోదాడకు ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తీసుకుని రవాణా చేస్తున్న లారీని పట్టుకున్నట్లు రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి తెలిపారు ఆదివారం సాయంత్రం మండల పరిధిలోని రామాపురం క్రాస్ రోడ్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న నేపథ్యంలో కృష్ణాజిల్లా లింగాల నుండి కోదాడకు ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను తరలిస్తున్న లారీని పట్టుకున్నట్లు ఆయన తెలిపారు లారీ డ్రైవరు రావెళ్ల శ్రీనివాస్ రావు లారీ ఓనర్ వేముల గోపి సాయి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

**హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 24:** ఆధ్యాత్మికత ద్వారా ప్రతి వ్యక్తిలో మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఈ నెల 27వ తేదీన ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే మహా పడిపూజ పోస్టర్ను ఆవిష్కరించి మాట్లాడుతూ కార్తీక మాసంలో భక్తిశ్రద్ధలతో స్వాములు మాలలు వేసుకొని నియమ నిబంధనలతో నిష్టగా జీవించడం ఆరోగ్యానికి ఎంతో మేలవుతుందన్నారు. ఇది వ్యక్తి క్రమశిక్షణకు దోహదపడు తుందన్నారు. మాలలు వేసిన స్వాములు, కార్యకర్తలు కుటుంబ సభ్యులతో కలిసి పడిపూజ మహోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎడవల్లి నరేందర్ రెడ్డి, మేడిపల్లి మోహన్ రావు, కుకడాల వెంకటేశ్వర్లు, రాజా రమేష్ యాదవ్, పొదిల కృష్ణ , నె ర్మటి వెంకటరెడ్డి, రావుల శ్రీనివాస్, కుందూరు శ్యాంసుందర్, మంద నర్సిరెడ్డి, కుందూరు వెంకటరెడ్డి, పిల్లి ఆంజనేయులు, వెంపటి శ్రీనివాస్, పాండు నాయక్, జూపల్లి శ్రీనివాస్, ఆంజనేయులు, ప్రసాద్ నాయక్, సుధాకర్ తదితర స్వాములు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

# మతి స్థిమితంలేని వ్యక్తి మృతి

*మునుగోడు,24నవంబర్,ప్రభాతవార్త:*

మతి స్థిమితంలేని వ్యక్తి ప్రమాదవశాత్తు వాగు నీటిలో పడి మరణించిన సంఘటన మండల పరిధిలో చోటు చేసుకుంది. మునుగోడు ఎస్ఐ ఈ.రవి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చొల్లేడు గ్రామానికి చెందిన దోటి సత్తయ్య(31) అనే వ్యక్తి మతిస్థిమితం కోల్పోయి ఊరిలో తిరుగుతూ రెండు మూడు రోజులకు ఒక సారి ఇంటి వచ్చేవాడని, ఈ క్రమంలో ఈ నెల 21వ తేదీన ఇంటినుండి వెళ్లిపోయాడని ,కాగా సత్తయ్య చొల్లేడు గ్రామ శివారులోని పెద్దమ్మ గుడి సమీపంలో చొల్లేడు-కల్వకుంట్ల వాగునీటిలో శవమై తేలగా, వంగూరి శంకరయ్య అనే వ్యక్తి గమనించి కుటుంబ సభ్యలకు సమాచారం అందించారు .మృతుడి సోదరుడు నర్సింహ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

# పశువుల అక్రమ రవాణాకు అధికారుల చెక్

అధికారుల చర్యలు సఫలం.. అక్రమార్కుల ప్రయత్నాలు విఫలం

-వెల్లువెత్తుతున్న రైతులు ప్రశంసల పర్వం

-ఇదేవిధంగా కొనసాగించాలని అభిప్రాయం వ్యక్తం



**కోదాడ టౌన్, నవంబర్ 23, ప్రభాతవార్త :** కోదాడ కేంద్రంగా కబేలకు పశువులను తరలిస్తున్నారని ఇటీవల వెల్లువెత్తిన పలు ఆరోపణల నేపథ్యంలో పోలీస్ పశు వైద్య శాఖ మార్కెట్ కమిటీల అధికారులు శని ఆదివారాల్లో తీసుకున్న చర్యలతో అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడినట్లు అయింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నాడు పశు క్రయవిక్రయాలలో రాష్ట్రవ్యాప్తంగా రెండవ స్థానంలో ఉన్న కోదాడ పశువుల సంత కాలక్రమేనా తన ప్రభావాన్ని కోల్పోయింది. కారణమేమైనప్పటికీ సంత క్రయవిక్రయాలు తగడంతో వీటిపై ఆధారపడిన పలువులు ఇతర రంగాల వైపు వెళ్లడం జరిగింది. వాస్తవంగా ధాన్యం కొనుగోలు కొరకు షెడ్లను నిర్మాణం చేసినప్పటికీ ధాన్యం రాకపోవడంతో వాటిని కొందరు దళారులు తమ అడ్డాగా మార్చుకున్నారు. నిబంధనకు విరుద్ధంగా లేక దూడలను తరలించడంతోపాటు కనీస నిబంధనలు పాటించకుండా పరిమితికి మించి పశువులను వాహనాల్లోకి దూర ప్రాంతాలకు రవాణా చేసేవారు ఈ క్రమంలో వివిధ ప్రాంతాలలో అక్రమ మార్గంలో తరలిస్తున్న పశువులను అధికారులు పట్టుకొని గోషాలకు తరలించడం జరిగింది ఈ విషయంపై కోదాడ ఇన్చార్జి డిఎస్పి మట్టయ్య ఇటీవల సంతలోని ఏజెంట్ల తో ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేసి అమల్లో ఉన్న చట్టాల ప్రకారం రవాణా వాహనం పొడవు వెడల్పుల ఆధారంగా మాత్రమే పశువులను ఇతర ప్రాంతాలకు తరలించాలని దీనికి తోడు ట్రాన్స్పోర్టేషన్ ఆఫ్ అనిమల్స్ ఆక్టివ్ 2001 ప్రివెంటివ్ క్రుయాలిటీ టు అనిమల్స్ 1960 నిబంధన మేరకు పశువులను పశు వైద్యాధికారులు ధ్రువీకరించిన అనంతరం మాత్రమే తరలించాలన్నారు. దీంతో శని ఆదివారాల లో పశు వైద్యాధికారి ధ్రువీకరణ అనంతరం వాహన సామర్థ్య ఆధారంగా పశువులను తరలించడంతో కబేలాకు తరలించే పశువులను దళారులు తరలించే అవకాశం లేకుండా పోయింది. దీంతో పలువురు హర్షం వ్యక్తం చేస్తూ ఇదే పద్ధతిని ముందు కూడా కొనసాగించాలని పలువురు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు.

# కరెంట్ షాక్ తో పాడి గేద మృతి

*రాజాపేట, నవంబర్ 24 ప్రభాతవార్త.*



రాజపేట మండలంలోని పారుపల్లి గ్రామానికి చెందిన చిన్నం బాలరాజు రైతు పాడి గేదె ట్రాన్స్ఫారం వద్ద కరెంటు షాక్ తగిలి మృతి చెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. రైతు తెలిపిన ప్రకారం సుమారు ఒక లక్ష రూపాయల నష్టం వాటిలినట్టు తెలిపారు. ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు కోరారు.

# పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం

### ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

**కోదాడ నవంబర్ 24 ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం అభివృద్ధికి కట్టుబడి ఉందని స్థానిక ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డి అన్నారు. ఆదివారం క్యాంపు కార్యాలయంలో పట్టణ పరిధిలోని ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన నిలుస్తుందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సూర్యనారాయణ, మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల, కోదాడ మున్సిపల్ కమిషనర్ రమాదేవి, ఎమ్మార్వో వాజిద్ అలీ,



మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కౌన్సిలర్ కర్రీ శివ సుబ్బారావు, మాజీ కౌన్సిలర్ మోడెం సైదుబాబు యాదవ్, లబ్ధిదారులు పల్లపాటి సైదులు వీరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల వరుస తనిఖీలు

*నడిగూడెం, నవంబర్ 24, ప్రభాతవార్త*



ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలను, వసతి గృహాలను, రెసిడెన్షియల్ పాఠశాలలను అధికారులు రెండు రోజులుగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. మండల ప్రత్యేక అధికారి సతీష్ కుమార్, తాసిల్దార్ సరిత, ఎంపీడీవో సయ్యద్ ఇమామ్ తదితరులు గత రెండు రోజులుగా తనిఖీలు ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా అధికారులకు సూచనలు సలహాలు ఇస్తున్నారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారంతో పాటు చదువును అందించాలని ఆదేశించారు. మెనూ సక్రమంగా అమలు చేయాలని సూచించారు. వసతి గృహాల అధికారులు స్థానికంగా ఉండాలని ఎప్పటికప్పుడు విద్యార్థుల పరిస్థితిని సమీక్షించాలన్నారు. స్థానికంగా ఉండకపోతే సమయపాలన పాటించకపోతే ఉన్నత అధికారులకు తెలియపరుస్తామని సూచించారు. మెనూ అమలు విషయంలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు అన్నారు. విద్యార్థుల ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వైద్య పరీక్షల నిమిత్తం అందుబాటులో ఉన్న ఆస్పత్రులకు తీసుకెళ్లాలన్నారు. వసతి గృహాల్లో భోజనం చేసి రుచికరంగా ఉన్నాయా అనే విషయాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

# సిపిఎం మండల కార్యదర్శిగా బుర్రి శ్రీరాములు

*మునగాల నవంబర్ 24 ప్రభాతవార్త*



సిపిఎం మునగాల మండల కార్యదర్శిగా మండల పరిధిలోని కలకోవా గ్రామానికి చెందిన బుర్రి శ్రీరాములు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, మండల పరిధిలోని గణపవరం గ్రామంలో నిర్వహించిన సీపీఎం 9వ మండల మహాసభలో పార్టీ ప్రతినిధులు ఆయనను మండల కార్యదర్శిగా ఎన్ను కున్నట్లు వారు తెలిపారు, ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ మహాసభలో మండల వ్యాప్తంగా 23 మందితో మండల కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందని, మహాసభలో వివిధ తీర్మానాలను ఏకగ్రీవంగా సభ ఆమోదించడం జరిగిందని చెప్పారు. మండలంలో సిపిఎం బలోపేతానికి తాను శక్తివంచన లేకుండా పని చేస్తానన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యత ఉద్యమించ నున్నట్లు చెప్పారు. తనను మండల కార్యదర్శిగా ఎన్నుకోవడానికి సహ కరించిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జోలకంటి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి మరియు జిల్లా మండల నాయకత్వానికి మరియు పార్టీ ప్రతినిధులకు వారు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# మెడికల్ షాప్ అసోసియేషన్ అధ్యక్షునిగా సుమన్

*మునగాల నవంబర్ 24 ప్రభాతవార్త*

మండల కేంద్రంలో ఆదివారం మండల మెడికల్ అసోసియేషన్ అధ్యక్షునిగా అమరగాని. సుమన్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మెడికల్ అసోసియేషన్ సమస్యల పరిష్కారం కోసం తన వంతుగా కృషి చేస్తానన్నారు. మండల ప్రజలకు నాణ్యమైన మందులు అందించడంలో ముందుండే విధంగా ప్రతి ఒక్కరు అందించేలా కృషి చేస్తానన్నారు. ప్రజల ఆరోగ్య క్షేమాలకు అందించేటటువంటి మందులను సేవా దృక్పథంతో అందజేయడంలో ముందు ఉండనున్నట్లు చెప్పారు. అనంతరం నూతన అధ్యక్షుని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు మండవ. శ్రీను అజయ్ రామకృష్ణ మధు కాసర్ల నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా గౌడ సంఘ కార్తీక వన మహోత్సవం

*చిలుకూరు, నవంబర్ 24 ప్రభాతవార్త :*



మండలకేంద్రంలోని నెల్లూరి నాగేశ్వరావు మామిడి తోటలో ఆధివారం కార్తీక గౌడ సంఘ వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి, తోటలోని ఊసిరి చెట్టు వద్ద మహిళలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పలువురు దంపతులు పీఠలమీద కూర్చోని సత్యనారాయణస్వామి వ్రతం చేశారు. అనంతరం పలువు మాట్లాడుతూ గౌడ సంఘం అభివృద్దికి పేద గౌడ కుటుంబాలకు చేయుతనివ్వాలని అన్నారు. కార్తీక వనబోజనాలు ఏర్పాట్ చేసిన పలు సంస్రృతిక కార్యర్కమాలు పలువురిని ఆకట్టుకున్నాయి, ఈకార్య క్రమంలో గౌడ సంఘనాయకులు కడియాల వెంటేశ్వర్లు, కొండా కోటయ్య, అంబాల రాంబాబు, మండవ అచ్చయ్య, మల్లం వెంకటేశ్వర్లు, మండవ వీరబాబు, గుండు వెంకట్వేర్లు, గౌడ కులస్తుల కుటంభసభ్యులుపాల్గొన్నారు.

# జాతీయ స్థాయి అవార్డు అందుకున్న అర్చకులు

*చిలుకూరు, నవంబర్ 24 ప్రభాతవార్త :*



మండలకేంద్రంలోని కాలువ ఒడ్డున ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో అర్చ కులుగా పని చేస్తున్న చింతా పట్టణం రజనీకాంత్ ఆచార్యులు జాతీయ స్థాయి చతుర్ముఖ సింహ 2024 సంవత్సరం గాను అవార్డుతో పాటు సన్మాణ పురస్కారం అందుకున్నారు. ఈ అవార్డును అర్చకులుగానే కాకుండా వివిద రంగాలల్లో ప్రావిణ్యం సంపాదించి రచయిత, కవి, గాయకుడు, కళాకారుడు, ఆర్టీస్టుగా సామాజిక సేవలు, ఆద్యాత్మిక ప్రవచన కర్తగా వైద్యులుగా భక్తుల సమస్యలకు పరిష్కారంచూపించి విశేష సేవలు అందించిన సందర్బంగా గుర్తించి ఈ ఆవార్డును ప్రదానం చేసినట్లు అర్చకులు తెలిపారు.

## కోదాడ వార్త



# రోడ్డు నిర్మాణంతో తొలగిన ఇక్కట్లు

*నడిగూడెం, నవంబర్ 24, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన నడిగూడెం ప్రధాన రహదారి నుండి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం వరకు సిసి రోడ్డు నిర్మించడంతో రాకపోకలకు ఇబ్బందులు తొలిగాయి. గుంతలతో నుండి వర్షం పడితే పాదా చారులు సైతం నడిచి వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ కార్యాలయాలకు, కేజీబీవీ పాఠశాలకు వెళ్లాలంటే ఇబ్బందిగా మారింది. వర్షాకాలం మరింత సమస్యగా ఉండేది. ఎట్టకేలకు సిసి రోడ్డు నిర్మాణంతో ఇబ్బందులు తొలిగాయి.

# ఆకాశ దీపోత్సవం

*నడిగూడెం, నవంబర్ 24, ప్రభాతవార్త.*

స్థానిక శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో కార్తీకమాసాన్ని పురస్క రించుకొని ఆదివారం ఆకాశదీపోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి వచ్చి కార్యక్రమంలో పాల్గొని భగవంతుడు కృపకు పాత్రులయ్యారు. దీపాలను వెలిగించారు. ప్రమిదల్లో వత్తులు వేసి దీపాలను వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వరద చార్యులు ఎంతో నిష్టతో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. రత్నవరం, సిరిపురం, వేణుగోపాలపురం తదితర గ్రామాల్లోని ఆలయాల్లో ఆకాశదీపోత్సవ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. తీర్థ ప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.

# గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి నిధులు విడుదల

*నడిగూడెం, నవంబర్ 24, ప్రభాతవార్త.*

మండలంలోని ఎక్లాస్ కాన్ పేట తండా నూతన గ్రామ పంచాయతీగా ఏర్పడిన సంగతి తెలిసిందే. గ్రామపంచాయతీ పక్కా భవన నిర్మాణానికి గాను పంచాయతీరాజ్ శాఖ అధికారులు 20 లక్షల రూపాయలు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. నిధులు మంజూరు చేయించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలకు కాంగ్రెస్ నాయకులు, ఈకే పేట తండా ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. భవనం మంజూరు చేయించడం పట్ల హర్షం ప్రకటించారు.

# నాగార్జునసాగర్ లో వైభవంగా లక్ష బిల్వార్చన

**ప్రభాతవార్త నాగార్జునసాగర్ నవంబర్ 24** నాగార్జునసాగర్ పైలాన్ విఐపి పుష్కర్ ఘాట్ శ్రీ గంగా పర్వత వర్ధని సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయము నందు లక్ష బిల్వార్చన పూజ కార్యక్రమానికి భక్తులు పెద్దఎత్తు నహాజరయ్యారు. తెల్లవారు జామునే ఆలయానికి తరలివచ్చిన భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. తధనంతరం లక్ష బిల్వర్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక నాగార్జునసాగర్ ఎంఎల్ఏ జై వీర్ రెడ్డి, టీజీ జెన్కో సూపరిండెంట్ ఇంజనీర్ రఘురాం రెడ్డి హాజరయ్యారు. శివ దర్శనం కోసం భక్తులు బారులుదీరారు. ఆలయప్రాంగణం శివనామస్మరణతో మార్మోగింది. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ జూనూతల సుధాకర్ శాస్త్రి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. వేద పండితులు జూనూతుల త్రివేది, జూనూతుల త్రినాథ్ వచ్చిన భక్తులకు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. తదనంతరం అయ్యప్ప స్వాములకు, శివ స్వాములకు, ఆంజనేయ స్వాములకు, ఆలయానికి విచ్చేసిన అశేష భక్తులకు అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు.



# ఉద్యమకారుల ఆకాంక్షలను నెరవేర్చి తగిన గౌరవం కల్పించాలి

## తెలంగాణ మలిదశ ఉద్యమకారుల ఊరూరి

## పాదయాత్ర పేటలో ప్రారంభం

*సూర్యాపేట నవంబర్ 24 ప్రభాతవార్త:*



ఆరు దశాబ్దాల పాటు ఎంతో మంది ఉద్యమకారులు పోరాడి సాధించుకున్న తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేర్చడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైనాయని మలిదశ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు సామ అంజిరెడ్డి, మలిదశ తెలంగాణ ఉద్యమకారులు కుంట్ల ధర్మార్జున్లు అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలను నెరవేర్చి వారికి తగిన గౌరవం కల్పించాలని కోరుతూ మలిదశ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఊరూరా నిర్వహించే పాదయాత్ర ఆదివారం జిల్లా కేంద్రంలోని రైతుబజార్ అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రారంభమైంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పదేళ్ళు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమ కారుల సమస్యలను పరిష్కరించడంలో తీవ్ర నిర్లక్ష్యం వహించిందన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో ఉద్యమించిన ఉద్యమకారులను విస్మరించిన ప్రభుత్వాని కైన గుణపాఠం తప్పదు అన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమకారులు 241కిలో మీటర్లు పాదయాత్రగా ఉరూరా సాగుతూ ప్రజా ప్రతినిధులకు వినతులు సమర్పిస్తూ ఆఖరుగా భద్రచలం చేరుకొని ఉద్యమకారులను గుర్తించే సద్బుద్ధిని ప్రభుత్వానికి కల్పించాలని ఆ శ్రీరామచంద్రుడికి వినతిపత్రం సమర్పించడం జరుగుతుందన్నారు. తెలంగాణ కోసం ఉద్యమించిన ఉద్యమకారులను గుర్తించకపోవడంతో పాటు అమరుల కుటుంబాలను ఆదుకోవడంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైనాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో ఉద్యమకారులను గుర్తించి వారి ఆకాంక్షలను నెరవేర్చడంతో పాటు వారికి తగిన గౌరవం కల్పిస్తామని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని, ప్రతి పథకంలో అవకాశం కల్పిస్తామని, ఇండ్లు కట్టిస్తామని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన మాట ప్రకారం ఉద్యమకారులను గుర్తించి । తగిన గౌరవం కల్పించడంతో పాటు 250గజాల ఇంటి స్థలాన్ని కేటాయించి ఇల్లు నిర్మించి ఇవ్వాలని, సముచితరీతిలో పించన్లు అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ 1969 తొలిదశ ఉద్యమకారుల సంఘం నాయకులు బొమ్మిడి లక్ష్మీనారాయణ, మలిదశ తెలంగాణ ఉద్యమకారులు మిర్యాల వెంకటేశ్వర్లు, కొణతం అప్పిరెడ్డి, కోతి మాధవి మధుసూదన్రెడ్డి, ఎస్.కె.యూసుఫ్, కట్టోజు గోపి, మేడెబోయిన గంగయ్య, కొత్తగట్టు యాకయ్య, పాక సోమయ్య, గూడ సాయిగౌడ్, మోర శైలేందర్, ఏర్పుల రాములు, ఎం.డి. రహమాన్ అలి, సామ శ్రీనివాస్ డ్ల, బాణాల శ్రీను, సంకెపల్లి రఘునందన్రెడ్డి, తోట ఉప్పలయ్య, ఏర్పుల వీరనాథ్, ఏర్పుల నర్సయ్య, మల్లేష్నత, కుసుమ సిద్ధారెడ్డ, సర్గం మల్లయ్య, గడ్డం యాదగిరి, కన్నెబోయిన రమేష్, ఈరేటి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్ఏల సమస్యల పరిష్కారంలో విఫలమైన రాష్ట్ర ప్రభుత్వం

*జనగామ టౌన్, నవంబరు 24 ప్రభాతవార్త :*



వీఆర్ఏల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్రప్రభుత్వం వైఫల్యం చెందిందని వీఆర్ఏ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ వంగురు రాములు అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెం.81, 85 ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 3797మంది61సంవత్సరాలు పైబడిన వీఆర్ఏ వారసులకు త్వరితగతిన నియామక ఉత్తర్వులు ఇప్పించాలని కోరుతూ జనగామ కలెక్టరేట్ ముందు ఆదివారం నిరసన తెలియచేశారు. అనంతరం అదనపు కలెక్టరన పింకేష్కుమార్కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రంను అందచేశారు. అనంతరం నిరసన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన వీఆర్ఏ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ వంగురు రాములు మాట్లాడుతూ వీఆర్ఏ సమస్యలను పరిష్కరించడంలో గత టీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రెండుకూడా పూర్తిగా వైఫల్యం చెందాయన్నారు. వీఆర్ఏలు రాష్ట్ర వ్యాప్తంగా 80రోజుల పోరాట ఫలితంగా గత ప్రభుత్వం 81, 85 జీవోలను విడుదల చేసిందని ఈ జీవోలను అనుసరించి రాష్ట్రంలో ఉన్న 20,555మంది వీఆర్ఏలలో 16758మంది వీఆర్ఏలకు వివిధ శాఖలలో ప్రమోషన్ ఇచ్చి సర్దుబాటు చేసిందన్నారు. అదే జీవోలో ఉండి మిగిలిపోయిన మిగతా 3797మందికి కూడా ఉద్యోగాలు ఇస్తాం అని జీవోలో పొందుపర్చడం జరిగిందన్నారు. కానీ గత 16నెలలుగా కాలయాపన చేస్తుంది కానీ ఈ ప్రభుత్వం వచ్చి 11నెలలు అవుతున్నా పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. డిసెంబరు 7వ తదేఈన పెద్దఎత్తున సంబరాలు చేసుకొనుటకు సిద్ధం అయ్యిందని, జీవో వచ్చిన తరువాత ఇన్నినెలలు నిర్లక్ష్యం చేయడం అన్యాయం అన్నారు. ఈ ప్రభుత్వం మారిన తరువాత ఐదుగురు ఐఏఎస్లతో కమిటీ కూడా వేయడం జరిగింది కానీ గత ఎనిమిది నెలల నుంచి కమిటీ రిపోర్టు ఇవ్వకుండా కాలయాపన చేస్తుందన్నారు. అసెంబ్లీ సమావేశాల ముందే వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలు ఇస్తామని ప్రకటన చేయకపోతే అసెంబ్లీ సమావేశాల సందర్భంగా తమ పోరాటాలను ఉధృతం చేస్తామని, పెద్దఎత్తున ఆందోళన చేయడానికి వీఆర్ఏ జాక్ సిద్ధంగా ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లాకు చెందిన 61సంవత్సరాలు నిండిన వీఆర్ఏలు, వారి వారసులు పాల్గొన్నారు.

# మార్కెట్చైర్మన్ను సన్మానించిన యాదవసంఘం నాయకులు

*పాలకుర్తి, నవంబరు 24 ప్రభాతవార్త :*

జనగామ జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ను ఆదివారం పాలకుర్తి మండలకేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో పాలకుర్తి పట్టణ కులపెద్ద గొల్ల సలేంద్ర సోమన్న యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం యాదవ సంఘం నాయకులతో కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం జనగామ జిల్లా అధ్యక్షులు సిద్దిరాజు యాదవ్, యాదవసంఘం నాయకులు చిలువేరు కృష్ణమూర్తి, వర్రె వెంకన్న, కత్తుల భిక్షపతి, కత్తుల యాకయ్య, బైకాని ఐలేష్, బెల్లి యుగేంధర్, పాండుకృష్ణ, మారబోయిన ప్రకాష్, యాదవసంఘం నాయకులు పాల్గొన్నారు.



# ప్రతాప్రెడ్డి ఆర్థికసాయం

*బచ్చన్నపేట, నవంబరు 24 ప్రభాతవార్త :*



మృతురాలు కుటుంబానికి డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్రెడ్డి ఆర్థికసాయం అందించారని తమ్మడపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు శ్రీనివాస్రెడ్డి తెలిపారు. తమ్మడపల్లి గ్రామానికిచెందిన నిరుపేద మహిళా దొమ్మాత లచ్చవ్వ మరణించగా డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్రెడ్డి, మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి ఆదేశాల మేరకు లచ్చవ్వ కుటుంబ సభ్యులను కాంగ్రెస్పార్టీ తరుపున పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు దాసరి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పరామర్శించారు. ఈసందర్భంగా గ్రామశాఖ తరుపున రూ.4వేలు ఆర్థికసాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు రేణుక, కుమార్, కాశీ గ్రామస్తులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ గా తీగల గిరిధర్ రెడ్డి





## వైస్ చైర్మన్ గాచింతకుంట్ల వెంకన్న

*తుంగతుర్తి.నవంబర్ 24. ప్రభాతవార్త*

తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్గా నూతనకల్ మండల కేంద్రానికి చెందిన తీగల గిరిధర్ రెడ్డి. వైస్ చైర్మన్ గా తుంగతుర్తి మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామానికి చెందిన చింతకుంట్ల వెంకన్న ను ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ఆదివారం ప్రభుత్వ ఉత్తర్వులు వెలుపడ్డాయి. మార్కెట్ కమిటీ చైర్మన్గా గత ఆరు నెలల ముందే గిరిధర్ రెడ్డిని ఎంపిక చేసిన నేడు అధికారికంగా ఉత్తర్వులు వెలుపడ్డాయి. మార్కెట్ కమిటీ సభ్యులుగా మరో 12 మందిని నియమించారు. సభ్యులుగా సగ్గం నరసయ్య. వాసం వెంకన్న. జటంగి లింగయ్య. కారింగుల యాక సాయిలు. ఎండి నసీమున్నీసా బేగం. బానోతు శ్రీను. బత్తుల నాగమల్లు. భూక్య మధు. పాక అమృత. కొమ్ము వెంకన్న. రామ సాయి మమతా దేవి. బండారు దయాకర్ ఎఫ్ ఎస్ సి ఎస్ చైర్మన్ ను సభ్యులుగా నియమించడంతోపాటు మరో ముగ్గురు అధికారులను సభ్యులుగా నియమించారు .

# కడవేరుగు వెంకటేష్ కుటుంబానికి మేమున్నాం ఫౌండేషన్ సాయం.


*రాజపేట, నవంబర్ 24 ప్రభాతవార్త*



రాజపేట మండలం రేణిగుంట గ్రామానికి చెందిన కడవేరుగు వెంకటేష్ మృతి చెందగా ఆదివారం ఆ కుటుంబానికి "మేమున్నాం ఫౌండేషన్" సభ్యులు పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సాయం చేశారు. రేణిగుంట గ్రామస్తులు మేమున్నాం ఫౌండేషన్ కు అభినందనలు తెలిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

*పెద్ద అడిశర్లపల్లి 24నవంబర్ ప్రభాతవార్త:*



పిఏ పల్లి మండలంలోని పావురలగట్టు గ్రామానికి చెందిన సిగలంపట్ల రామచంద్రం యాదయ్య గారి కుమారుడు వివాహా మహోత్సవ వేడుకల్లో దేవరకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపినారు ,ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వీరబోయినఎల్లయ్య యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొడ్య నాయక్, మాజీ ఎంపీపీ తేర సత్యనారాయణ రెడ్డి, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు కొర్ర రాంసింగ్ నాయక్, మాజీ ఎంపీటీసీ నారాయణ నాయక్,యువజన కాంగ్రెస్ మండల నాయకులు రమేష్ ,కొండ్ర సుజీత్ , సుభాష్ నాయక్,మాజి సర్పంచ్ భీమా, రామ, శ్రీను, చెరుకు సురేష్,నాగేష్, సైలు,భాష,ఘసిరాం తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళాశక్తి సంబరాలను విజయవంతం చేయాలి

...మండల సమైక్య అధ్యక్షురాలు గాలెంక ఇందిర

నాంపల్లి,24నవంబర్,ప్రభాతవార్త:

ఇందిర మహిళాశక్తి కింద పాడి పశువులు, పెరటి కోళులన పెంపకం వంటివాటిని ప్రోత్సహిస్తూ రుణాలు అందిస్తున్నారని నాంపల్లి మండల సమైక్య అధ్యక్షురాలు గాలెంక ఇందిర అన్నారు. నాంపల్లి మండల కేంద్రంలో ఆదివారం అంబేద్కర్ వివో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.కొత్తగా మహిళా సంఘం సభ్యులను బొట్టు పెట్టి సంఘంలోకి ఆహ్వానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వడ్డీలేని రుణాలు, యూనిఫాంల తయారి, బ్యాంకు లింకేజి కార్యక్రమం,ఎంటర్ప్రైజెస్ ఏర్పాటు,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు,కొత్త సంఘం సభ్యులకు శిక్షణ,పొదుపు,రుణాలు,వాటి లాభాలను వివరించి చైతన్యం చేస్తామన్నారు.సంఘంలో చేరిన మహిళలకు ప్రభుత్వం ప్రమాద బీమా 10 లక్షల రూపాయలు,అంగవైకల్యంం 5 లక్షల రూపాయలు,సహజ మరణానికి 2 లక్షల రూపాయలు, రుణబీమాతోపాటు రుణాలు తీసుకున్న మహిళా సంఘం సభ్యురాలు మరణిస్తే లోన్ మొత్తం



మాఫీ అవుతుందని అన్నారు.వ్యవసాయానిక వందశాతం రుణమాఫీ పథకాలు ఉన్నాయని తెలిపారు.4 ఎకరాలు ఉన్న మహిళా సంఘం సభ్యులకు సోలార్‌ప్లాంట్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో విబికె సంతోష,సంఘ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# కార్తీకమాస వనమహోత్సవం

చండూరు,24నవంబర్,ప్రభాతవార్త:



నార్కెట్‌పల్లి దగ్గరలో గల అక్కినేపల్లి సాలగ్రామ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో చండూరు ఆర్యవైశ్య పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా కార్తీక వనభోజన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి భోజన వసతి దాత నెర్మట గ్రామానికి చెందిన మిట్టపల్లి రాజు అధ్యక్షత వహించారు.కార్యక్రమానికి చండూరు మండల ఆర్యవైశ్యులేకాకుండా నల్లగొండ, హైద్రాబాద్ సమీపంలో నివసిస్తున్న ఆర్యవైశ్య ప్రముఖులు విచ్చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తేలుకుంట్ల చంద్రశేఖర్, మండల అధ్యక్షులు తడకమల్ల శ్రీధర్,ప్రధాన కార్యదర్శి తాడిశెట్టి వెంకన్న, కోశాధికారి దాచేపల్లి సంపత్,పట్టణ అధ్యక్షులు తాడిశెట్టి సంతోష్,కార్యదర్శి వాస రాంబాబు,కోశాధికారి సోమవరపు చంద్రుడు,వాసవిమాత గుడి అధ్యక్షులు తేలుకుంట్ల జానయ్య,చండూరు 2వ వార్డు కౌన్సిలన్ మంచుకొండ కీర్తీ సంజయ్,వాసవిమాత గుడి కోశాధికారి బిక్కుమాండ్ల విశ్వరాథం,తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ స్కూల్ మంజూరుపై క్షీరాభిషేకం

కట్టంగూర్, నవంబర్ 24, ప్రభాతవార్త



నకిరేకల్ నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ స్కూల్ ని మంజూరు చేయించిన నకిరేకల్ నియోజకవర్గ శాసనసభ్యులు వేముల వీరేశంకి కట్టంగూరు మండల ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జిల్లా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి కి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం లకు కట్టంగూరు మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు రెడ్డిపల్లి వీరస్వామి, పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కాపుగంటి నరేష్, యువజన కాంగ్రెస్ నాయకులు ఐతగోని సైదులు గౌడ్, కొలిపాక సురేందర్, కొంపెల్లి శ్రీకాంత్ , రెడ్డిపల్లి నాగరాజు, చెరుకు శివ, గణేష్ దాసరి కిరణ్ , అలుగుబెల్లి వంశి రెడ్డి, మేకల హరిబాబు మాతంగి సురేష్ , కానుగు బబ్లూగౌడ్, అభి మరియు యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సాంస్కృతిక కార్యక్రమాలకు ఆర్థిక చేయూత

నార్కట్‌పల్లి, నవంబర్ 24 ప్రభాతవార్త

గ్రామంలో నిర్వహించే ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలకు తమ చేయూత ఎల్లవేళలా ఉంటుందని చెర్వుగట్టు దేవాలయ మాజి చైర్మన్ నల్ల వెంకన్న అనిత లు పేర్కొన్నారు.మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలో భజనలు, కోలాటాలు నేర్పిస్తూ అందరికీ కళల పట్ల ఇష్టాన్ని పెంచుతున్న శ్రీ శివరామ భక్తాంజనేయ భజన బృందం వారికి రూ.16,116 ఆర్థిక సహాయాన్ని అందించి శుభాభినందనలు తెలిపారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మేడి రవి, దండు జగన్, మేడి భద్రయ్య, దండు నరసింహ,నల్ల మహేష్, గంగదేవి మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఆత్మహత్యాయత్నం చేస్తున్న మహిళను కాపాడిన పోలీసులు

నార్కట్‌పల్లి, నవంబర్ 24 ప్రభాతవార్త



భార్యాభర్తల గొడలవలు, కుటుంబ సమస్యలు ముదిరి తాను ఆత్మహత్య చేసుకుంటానని ప్రయత్నించిన మహిళను నార్కట్‌పల్లి పోలీసులు వెతికి పట్టుకుని కాపాడిన సంఘటన శనివారం మండలంలోని చెర్వుగట్టు గ్రామంలో చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆమనగల్‌కు చెందిన కర్నాటి శ్రీశైలం భార్య కర్నాటి పద్మ వయసు 24 సంవత్సరాలు భర్తతో గొడవపడి ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించి చెర్వుగట్టు గుట్టపైకి వెళ్ళింది.కుటుంబ సభ్యులు భయాందోళనలకు గురై వెంటనే 100 కు సమాచారం అందించగా వారు వెంటనే స్పందించి గుట్టపైకి చేరుకుని పద్మను వెతికి ఆమె ఆత్మహత్య చేసుకోకుండా కాపాడారు.ఆమెకు సరైన కౌన్సెలింగ్ ఇచ్చి స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు.హెడ్ కానిస్టేబుల్ రమేష్ ఆమెను కాపాడి స్టేషన్‌కు తరలించారు.కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి తగిన సూచనలను అందించారు.

# నేటి నుంచి కొనసాగనున్న ప్రజావాణి కార్యక్రమం

జనగామ టౌన్, నవంబరు 24 ప్రభాతవార్త :



ప్రతీ సోమవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం నేడు (ఈనెల 25 సోమవారం) నుంచి యధావిధిగా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇంటింటి సమగ్ర సర్వే కారణంగా వాయిదాపడిన ప్రజావాణి కార్యక్రమం నేటినుంచి యధావిధిగా కొనసాగుతుందని, ప్రజలు వారివారి సమస్యల పరిష్కారంకోసం కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో పరిష్కరించుకోవచ్చునని పేర్కొన్నారు.




# సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

చండూరు రూరల్,24నవంబర్,ప్రభాతవార్త:



మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో బోడంగిపర్తి గ్రామానికి చెందిన తోటకూర అంజయ్యకు మంజూరు అయిన సిఎం రిలీఫ్ ఫండ్ రూ.35వేల చెక్కును మాజి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుజా ఉద్దీన్,గ్రామశాఖ అధ్యక్షుడు ఇద్దయ్య ఆదివారం పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో తోటకూర వెంకన్న, చెనగని నందు,సరికొండ ముత్యాలు, గ్రామస్తులు,పాల్గొన్నారు.

# కెఎస్‌వి గార్డెన్ నూతన ఫంక్షన్‌హాల్ ప్రారంభోత్సవం

చింతపల్లి,24నవంబర్,ప్రభాతవార్త:



చింతపల్లి మండల కేంద్రంలో శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయానికి అతి సమీపంలో కెఎస్‌వి గార్డెన్ ఫంక్షన్‌హాల్‌ను ఏపిజివిబి బ్యాంకు వారి సహకారంతో నల్లగొండ ఎజిఎం అండ్ ఆర్ఎం విజయభాస్కర్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఫంక్షన్‌హాల్ చైర్మన్ కొవ్వూరి నర్సింగ్‌రావు వారికి ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించి మాట్లాడుతూ చింతపల్లి మండలం పరిసర ప్రాంత పేద ,మద్య తరగతి ప్రజలకు వివాహాది శుభకార్యాలతోపాటు అన్ని రకాల శుభకార్యాలకు కెఎస్‌వి గార్డెన్ ఫంక్షన్‌హాల్ అన్ని సౌకర్యాలతో ఉద్యోగులకు,వ్యాపారులకు అన్ని వర్గాల ప్రజలకు అనుకూలంగా ఉంటుందని ,వినియోగదారులు ఫంక్షన్‌హాల్‌ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో చీఫ్ మేనేజర్ ఎం.దేవేందర్,కెహెచ్ నాయక్‌బ్రాంచ్ మేనేజర్ ,ఎస్. భాస్కర్ సీనియర్ మేనేజర్,వి.రాజశేఖర్ మార్కెటింగ్ ఆఫీసర్,బి.సురేఖ డెస్క్ ఆఫీసర్,తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ శివాలయంలో ప్రత్యేక పూజలు

**నార్కట్‌పల్లి, నవంబర్ 24 ప్రభాతవార్త** కార్తీక మాసోత్సవాలు సందర్భంగా పట్టణ కేంద్రంలోని శ్రీశ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి దేవా లయంలో ఆదివారం పరమశివునికి పంచామృతాభిషేకములు, అర్చనలు, సప్తహారతులు నిర్వహించారు.అనంతరం నవగ్రహమండపంలో సూర్యభగవానునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో చైర్మన్ పుల్లెంల శ్రీనివాస్ గౌడ్ పద్మ దంపతులు, అర్చకులు నిడిగొండ భగవాన్ శర్మ , ధర్మకర్తలు జెరిపోతుల పద్మ, తెల్సూరి సత్తమ్మ, భక్తులు దూదిమెట్ల స్రవంతి, మేడబోయిన మంగ , గంప కవిత, రాజపాక సుజాత, వేముల లక్ష్మి, ప్రజ్ఞాపురం విజయ, రజిత, జెరిపోతుల భరత్, మల్లెబోయిన శ్రీనివాస్, కాలురాం తదితర భక్తులు పాల్గొన్నారు.



# బీసీ గురుకుల పాఠశాలను ఆదర్శ పాఠశాలను పరిశీలించిన హెచ్‌ఆర్‌ఎఫ్ నల్గొండ జిల్లా ప్రతినిధులు

*నకిరేకల్ ప్రభాత వార్త నవంబర్ 24*

మానవ హక్కుల వేదిక ప్రతినిధులు నల్గొండ మరియు కనగల్ మండలాలలో గల మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ గురుకుల మరియు ఆదర్శ పాఠశాలలను పరిశీలించడం జరిగింది. పాఠశాల వసతి గృహంలో విద్యార్థులకు సరిపడా వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురువు తున్నారని. చలి కాలంలో విద్యార్థులు చల్లటి నీటితో స్నానం చేయటం వల్ల విద్యార్థులు అనారోగ్యాలకు గురి అవుతున్నారని అన్నారు. పాఠశాలలు ప్రారంభమై ఆరు నెలలు కావస్తున్న దుప్పట్లు, ఏర్పాటు చేయలేదనీ విద్యార్థులు వారి ఇంటి వద్ద నుంచి దుప్పట్లు తెచ్చుకొని వాడుకుంటున్నారని అన్నారు. బాలికల పాఠశాలకు ప్రధానంగా ఉండవలసిన రక్షణ ప్రహరీ గోడ నాలుగు వైపులా ఎత్తు తక్కువ ఉండడం వల్ల రాత్రి సమయంలో విద్యార్థులు భయాందోళనకు అవుతున్నారని అన్నారు. విద్యార్థులకు ఉదయం పూట పెట్టె ఆహారం సరిపోవటం లేదని విద్యార్థులు తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య మంచి వసతి సౌకర్యాలు కల్పించాలని మరియు సరిపడా పౌష్టిక ఆహారం అందించాలని నల్లగొండ



జిల్లా మానవ హక్కుల (హెచ్ఆర్ఎఫ్) ప్రభుత్వాన్నిడిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా హెచ్ఆర్ఎఫ్ అధ్యక్షుడు అక్కెనపల్లి వీరస్వామి, ప్రధాన కార్యదర్శి అద్దంకి దశరథ, ఉపాధ్యక్షులు చింతమల్ల గురవయ్య, సహాయ కార్యదర్శి చెట్టిపల్లి కాశీరాం, కార్యవర్గ సభ్యులు మహమ్మద్ జరిన పాల్గొన్నారు.

## డిసెంబర్ 2న జరిగే సీపీఐ (ఎం) ప్రదర్శన, బహిరంగ సభను జయప్రదం చేయాలి

### మండల సహాయ కార్యదర్శి కత్తుల లింగస్వామి



**చిట్యాల రూరల్, నవంబర్ 24, ప్రభాతవార్త :** ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమిస్తున్న సీపీఐ (ఎం) నల్లగొండ జిల్లా 21వ మహాసభల సందర్భంగా డిసెంబర్ 2న మిర్యాలగూడ పట్టణ కేంద్రంలో నిర్వహించనున్న మహా ప్రదర్శన, బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆపార్టీ చిట్యాల మండల సహాయ కార్యదర్శి కత్తుల లింగస్వామి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో ఆదివారం మహాసభల కరపత్రాలను ఆయన ఆవిష్కరించి పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 2, 3, 4 తేదీల్లో మిర్యాలగూడలో జరిగే మహాసభలకు జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన ప్రతినిధులు, అతిథులు వివిధ రంగాలలో పనిచేస్తున్న ముఖ్య నాయకులు పాల్గొంటారని తెలిపారు. నల్లగొండ జిల్లాను సస్యశ్యామలం చేసే శ్రీశైలం సొరంగ మార్గం, డిండి ఎత్తిపోతల పథకాలను ప్రభుత్వం తగినన్ని నిధులు కేటాయించలేకపోవడం వలన పనులు నత్తనడకన సాగుతున్నాయని, సొరంగ మార్గం పనులు ఇంకా 10 కిలో మీటర్లు మిగిలి ఉందని, ఉదయ సముద్రం ఎత్తిపోతల పథకం పనులు పూర్తి కాలేదని, ప్రాజెక్టుల పూర్తికి సీపీఎం పార్టీ నిరంతరం ఆందోళన, పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువతోపాటు డిస్ట్రిబ్యూటర్లు, లిఫ్టుల మరమ్మతులు చేయుటకు, మూసీ ప్రాజెక్టులో పూడిక తీసి కుడి, ఎడమ కాల్వల మరమ్మతులు, ఆధునీకరణకు నిధులు కేటాయించాలన్నారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టులో భూములు కోల్పోయిన వారికి నష్టపరిహారంతో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని ఉద్యమం చేస్తున్నది సిపిఐ(ఎం) పార్టీ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ కార్యదర్శి కత్తుల యాదయ్య, సీనియర్ నాయకులు ఎండీ జహంగీర్, పిన్నింటి నారాయణరెడ్డి, ఎండి సోహెల్, నరేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి నగదు అందజేత

*చిట్యాల రూరల్, నవంబర్ 24, ప్రభాతవార్త :*

చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన మిర్యాల బీరయ్య ఇటీవల మృతి చెందాడు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు అంతటి పారిజాత నర్సింహా గౌడ్ ఆపార్టీ నాయకులతో కలిసి ఆదివారం మృతుడి నివాసానికి వెళ్లి బీరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, దశదినకర్మకు ఆమె రూ. 5వేలు నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. ఈకార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు సుర్కంటి సత్తిరెడ్డి, మాజీ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ, కార్యదర్శి చిరగోని శ్రీశైలం యాదవ్, పాల సంఘం చైర్మన్ మారగోని యాదయ్య, మాజీ ఉపసర్పంచ్ ఏనుగు మాధవిసుధాకర్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు ఏనుగు పద్మారెడ్డి,



అంతటి శోభరాజు, కాంగ్రెస్ నాయకులు పగిళ్ల యాదయ్య, దేశబోయిన మల్లేష్, గోలి మహేష్, ఖాజా పాషా, మెడగోని సత్తయ్య, గోలి శంకరయ్య, ముదుపు యాదిరెడ్డి, మంకాల నరేందర్, చింతకింది వెంకటేష్, కొరగోని చెన్నయ్య, దొండ యాదయ్య, చిరగోని శ్రీశైలం, చెరుకు శ్రీకాంత్, ఆకుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కిక్కిరిసిన ఆలయాలు

### కార్తీక మాస వన సమారాధనలు,వనభోజనాలు

**నార్కట్‌పల్లి, నవంబర్ 24 ప్రభాతవార్త** హరిహరులకు ప్రీతికరమైన పవిత్ర కార్తీక మాసంలో దీపం యొక్క ప్రాముఖ్యత ఎంతో ఉంది.అందునా ఆలయంలో హరి హరుల సన్నిధిలో దీపారాధన ఎంత పుణ్యమో ఉసిరి చెట్టుకింద దీప సమారాధన, అక్కడే స్వామి అమ్మవార్ల నామ స్మరణ, పారాయణాలు, వన భోజనాలు అంతే ప్రాముఖ్యం.పవిత్ర కార్తీక మాసం ఆదివారం సందర్భంగా మండలంలోని హరిహర క్షేత్రం గోపలాయిపల్లి శ్రీ శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయంలో వివిధ ప్రాంతాలకు చెందిన ఆర్యవైశ్యులు కార్తీక వనభోజనాల కార్యక్రమాలను నిర్వహించుకుని భక్తిశ్రద్ధలతో దీపారాధనలు, పారాయణాలు, ఆటపాటలు, భోజనాలు నిర్వహించు కుని రోజంతా ఉత్సాహంగా గడిపారు.నార్కట్‌పల్లి మండల ఆర్యవైశ్య ఆర్యవైశ్య మహాసభ మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వనభోజనాల కార్యక్రమంలో ఆర్యవైశ్యులంతా పాల్గొని స్వామి వారి సన్నిధిలో రోజంతా గడిపి ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు పాల్వాయి భాస్కర్‌రావు మాట్లాడుతూ ఐక్యతతోనే ఏదైనా సాధ్యమని , అందుకే "కలిసి ఉందాం –ఆటపాటలతో కలిసి తిందాం" అను శీర్షికతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని దీనికి మండలంలోని ప్రతి ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు హాజరయి విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో భాగంగా మహిళలకు , చిన్నారులకు, పురుషులకు వివిధ ఆటల పోటీలు నిర్వహించి గెలిచిన వారికి బహుమతులు అందజేశారు.ఆయా ఆటల పోటీలలో ప్రతి ఒక్కరూ ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల ఆర్యవైశ్యులందరూ పాల్గొన్నారు. చిట్యాల ఆర్యవైశ్యులు, మిర్యాలగూడకు చెందిన యోగ బృందం సభ్యులు కార్తీక వనభోనాల కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు.









## యూత్ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వేముల వీరేశంకి పాలాభిషేకం


*కేతేపల్లి, నవంబర్ 23, ప్రభాతవార్త:*



ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ స్కూల్ నకిరేకల్ నియోజకవర్గంలో ఏర్పాటు చేయుటకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మంజూరు చేశారు. దీనికి అహర్నిశలు ఎంతో కృషి చేసిన ఎమ్మెల్యే వేముల వీరేశంకి కాంగ్రెస్ యూత్ ఆధ్వర్యంలో కేతేపల్లి మండల కేంద్రంలో పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేతేపల్లి మండల యూత్ కాంగ్రెస్ నాయకులు మున్నా అశోక్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతి పేద విద్యార్థికి సైతం అంతర్జాతీయ స్థాయి నాణ్యతతో కూడిన విద్యను అందించాలన్న లక్ష్యంతో ఈ ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మాణా నికి శ్రీకారం చుట్టారు. అందులో భాగంగానే నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం అహర్నిశలు కృషి చేయడంతో నకిరేకల్ నియోజకవర్గానికి ఈ ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ స్కూల్ మంజూరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు తరుణ్, ఫణి, అఖిల్, నాగరాజు నరేష్, ప్రణయ్, గౌతమ్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి పరామర్శ

*చిట్యాల రూరల్, నవంబర్ 24, ప్రభాతవార్త :*



చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామానికి చెందిన మేడి కృష్ణయ్య సతీమణి మేడి సుగుణమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆదివారం ఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతురాలి భర్త కృష్ణయ్యను ఓదార్చి మనోధైర్యాన్ని కల్పించారు. అదేవిధంగా మండలంలోని వెంబావి గ్రామానికి చెందిన సిద్దగోని పరమేష్ మాతృమూర్తి సిద్దగోని భారతమ్మ ఇటీవల మృతి చెందింది. కుటుంబ సభ్యులు నిర్వహించిన దశదిన కర్మకు ఆయన హాజరై మృతురాలి చిత్రపటం వద్ద పూలువేసి అంజలి ఘటించారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు సుంకరి యాదగిరి గౌడ్, జనగాం నర్సింహా గౌడ్, కల్లూరి మల్లారెడ్డి, ఉయ్యాల లింగయ్య, బోగరి నర్సింహా, నర్రా భిక్షం రెడ్డి తదితరులు ఉన్నారు.

## వివాహ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం



**కేతేపల్లి, నవంబర్ 23, ప్రభాతవార్త:** కేతేపల్లి మండల కాసనగోడు గ్రామానికి చెందిన బుడిగె జానయ్య కుమార్తె వివాహానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడేది సిపియం పార్టీ మాత్రమే

తెలంగాణ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**కేతేపల్లి, నవంబర్ 23, ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కారానికి, పేద ప్రజల సంక్షేమానికి పోరాడేది సిపియం పార్టీ మాత్రమేనని తెలంగాణరాష్ట్ర సిపియం కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. కేతేపల్లి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన సిపియం పార్టీ మండల కార్యాలయాన్ని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, యంఎల్‌సి చెరుపల్లి సీతారాములుతో కలిసి ఆదివారం ప్రారంభిస్తూ ఆయన మాట్లాడారు. కేతేపల్లి మండల కార్యదర్శి చింతపల్లి లూర్థుమారయ్య, అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ పోరాటాల ఖిల్లా నకిరేకల్ ప్రాంతం అని అధికార కాంగ్రెస్, బిజెపి గతంలోని అధికార పార్టీ బిఆర్‌ఎస్‌లు ప్రజావ్యతిరేక పనులు చేస్తున్నారని ముఖ్యంగా ప్రస్తుత అధికార పార్టీ వారంతా రియల్‌ఎస్టేట్ వ్యాపారులుగా, కాంట్రాక్టర్లుగా మారి ప్రజాధనాన్ని దోచుకుంటున్నారని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ నేడు సిపియం కార్యకర్తల ప్రజాసమస్యల పరిష్కారానికి పోరాడాలని ఈ మండల ప్రజా సమస్యల పరిష్కారాని మండల కార్యాలయం ఉద్యమ కేంద్రంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి జిల్లా సభ్యులు బోళ్ళ నర్సింహారెడ్డి, బొజ్జ చిన్నవెంకులు,కందాల ప్రమీల,



తుమ్మల వీరారెడ్డి, స్థానిక నాయకులు యాళ్ళ అశోక్‌రెడ్డి, లకపాక రాజు, కూట లింగయ్య తదితరులు పాల్గొని మాట్లాడారు. నూతన భవనానికి నకిరేకల్ ప్రాంత మొదటి ఎమ్మెల్యే నంద్యాల శ్రీనివాస్‌రెడ్డి భవనంగా నామకరణం చేశారు. ఈ సమావేశంలో వారి కుమారులు వేణుధర్‌రెడ్డి, కృపాకర్‌రెడ్డి, అమరవీరులు, తెలంగాణ సాయుధ పోరాట వీరుల వారసులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిపియం పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్య శ్రేయస్సుకై ఉచిత వైద్య శిబిరాలు

ప్రతి ఆదివారం గ్రామ గ్రామాన ఉచిత వైద్య శిబిరాలు

మల్లాపురంలో 150మందికి ఉచిత వైద్య సేవలు,

మందుల పంపిణీ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు తగు జాగ్రత్తలు,

సలహాలు,సూచనలు సూర్య హాస్పిటల్

ఎండి డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి

**పెద్ద అడిశర్లపల్లి 24నవంబర్ ప్రభాతవార్త:** పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు వారి ప్రజా ఆరోగ్య శ్రేయస్సు దృష్ట్యా గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి పేదలకు ఉచిత వైద్యం, పరీక్షలు ఉచిత మందులు అందజేస్తున్నామని సూర్య హాస్పిటల్ ఎండి పాల్వాయి వెంకట్ రెడ్డి తెలిపారు. ఆదివారం నాడు పీఏ పల్లి మండలం మల్లాపురం లో సూర్య హాస్పిటల్స్ నల్గొండ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి



ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సలహాలు ,సూచనలు సూచించారు. అనంతరం గ్రామస్తులు డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రామస్తులు బోడ్డుపల్లి సత్తయ్య జిల్లా రాములు, గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్ల నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే వేముల





***చిట్యాల రూరల్, నవంబర్ 24, ప్రభాతవార్త :***

చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామంలో రూ. 1.16 కోట్ల వ్యయంతో జరుగుతున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదివారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాటాడుతూ నాణ్యతతో పనులు త్వరితగతిన పూర్తిచేయాలని కాంట్రాక్టర్‌లను ఆదేశించారు.

**మృతదేహాలకు నివాళులర్పించిన ఎమ్మెల్యే వేముల**

చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామానికి చెందిన కప్పల శేఖర్ తండ్రి కప్పల సత్తయ్య, మేడి కృష్ణయ్య సతీమణి మేడి సుగుణమ్మలు అనారోగ్యంతో మృతిచెందగా ఆదివారం ఆగ్రామంలోని మృతుల నివాసాలకు వేర్వేరుగా వెళ్లి మృతదేహాలను సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్విండో డైరెక్టర్ నర్రా మోహన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ సాగర్ల నరేష్, మేడి శ్రీను, జాల లింగులు, మేడి వీరస్వామి, నర్ర వేణుగోపాల్ రెడ్డి, బూరుగు వీరస్వామి, పృద్వి, బెల్లపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండలో బాలస్వామికి ఘన సన్మానం

యస్.సి.జడ్ఐఈయఫ్ వర్కింగ్ కమిటీ మెంబరుగా ఎన్నికపై అభినందనలు

**నల్లగొండ అర్బన్, నవంబర్ 24 ప్రభాతవార్త** బెంగళూరులో జరిగిన సౌత్ సెంట్రల్ జోనల్ ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ యూనియన్ వర్కింగ్ కమిటీ సభ్యులుగా ఎన్నికైన ఐసీఈయూ సికింద్రాబాద్ డివిజన్ నల్లగొండ జిల్లా జాయింట్ సెక్రటరీ, నల్లగొండ జిల్లా రథసారథి కామ్రేడ్ పెరుమాళ్ళ బాలస్వామిని ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగిన ఐసిఈయు బ్రాంచ్ అధ్యక్ష, కార్యదర్శుల సమావేశంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యకమంలో ఐసీఈయూ నాయకులు గడ్డం నవీన్ దాస్, కృష్ణయ్య, బెల్లంకొండ కన్నయ్య, పోలె లింగయ్య, పల్లపు లింగయ్య, ఎరుకల యాదగిరి, వేముల శ్రీనివాస్, ఐతగోని లక్ష్మి నారాయణ, శ్రీనివాస్ రెడ్డి, ఎ.రమేష్, కొప్పు వెంకన్న గౌడ్, గుండుగోని శ్రీనివాస్, గునుగంటి శేఖర్, డి.విజయ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొని సన్మానించారు.



## నల్లగొండ




# సమగ్ర కుటుంబ సర్వే డాటాను తప్పులు లేకుండా ఆన్లైన్లో నమోదు చేయాలి

దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి



**డిండి, నవంబర్ 24, ప్రభాతవార్త** ఎన్యూమరేటర్ల ద్వారా సేకరించిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే వివరాల ను ఎటువంటి తప్పులు దొర్లకుండా సకాలంలో ఆన్ లైన్లో నమోదు చేయాలని దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి డేటా ఎంట్రీ ఆపరేటర్లుకు సూచించారు. ఆదివారం డిండి మండల పరిషత్ కార్యాలయ ఆవర ణలోని స్త్రీ శక్తి భవనంలో డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్యూ మరేటర్లు మరియు సూపర్ వైజర్ పర్యవేక్షణలో ఈ నెల 22 నుండి 10 రోజుల లోగా ఎటువంటి తప్పులు జరగకుండా డేటాను ఆన్లైన్లో త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఈ సందర్భంగా డేటా ఎంట్రీ ఆపరేటర్లకు సలహాలు, సూచనలు చేశారు. సర్వే వివరాలను నమోదు చేసేందుకు స్త్రీ శక్తి భవ నంలో అవసరమైన కంప్యూటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఆపరేటర్లు అందరూ విధిగా సమయానికి హాజరై మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు సంబంధించిన సర్వే వివరాలను ఇక్కడే కంప్యూటర్లో నమోదు చేయవల్సి ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అంబటి ఆంజనేయులు, సీనియర్ అసిస్టెంట్ ముస్తఫా, ఆరైలు నరసింహ , శ్యామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి



**డిండి, నవంబర్ 24 ప్రభాతవార్త** వసతి గృహాల్లోని విద్యార్థినీ, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని దేవరకొండ ఆర్ డి ఓ రమణారెడ్డి సాంఘిక సంక్షేమ వసతి గృహాల వార్డెన్లలకు సూచించారు. ఈ మేరకు ఆయన ఆదివారం దేవరకొండ డివిజన్లోని డిండి మండలంలోని పలు వసతి గృహాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా వార్డెన్ లకు పలు సూచనలను, సలహాలు అందజేశారు. వసతి గృహాల యజమానులు విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహించొద్దని సూచించారు. ఆర్డీవో రమణారెడ్డి వెంట తహసిల్దార్ అంబటి ఆంజనేయులు, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ శిరీష తదితరులు పాల్గొన్నారు.



# సర్వే డేటా ఎంట్రీ కీలకమైనది రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు

*భువనగిరి నవంబర్ 24 ప్రభాతవార్త :*



డోర్ లాక్, వలస వెళ్ళిన వారి వివరాలు ఫోన్ కాల్ ద్వారా సేకరించాలని రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై ఆయన ఆదివారం జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చివరి దశకు చేరుకుంటుందని, సర్వే డేటా ఎంట్రీ చాలా కీలకమైందని, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వవద్దని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.ఆదివారం ఉదయం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జార్ఖండ్ రాజధాని రాంచి నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ,సర్వే డేటా ఎంట్రీ లో నాణ్యత చాలా ముఖ్యమైందని, ప్రభుత్వం ఈ అంశంపై దృష్టి కేంద్రీకరించిందన్నారు. సర్వే దశలో పట్టణ ప్రాంతాల్లో డోర్ లాక్, ఇంటి వద్ద అందుబాటులో లేకపోవడం వంటి కొన్ని సమస్యలు తలెత్తేయని,వారికి ఫోన్ కాల్ చేసి సర్వే గురించి తెలియజేయడం ద్వారా ఆ వివరాలను క్రమ బద్ధకరించుకోవాలని, వారిని అందుబాటులో ఉండమని కోరాలని ఆదేశించారు.కొన్ని వసతి గృహాల్లో, రెసిడెన్షియల్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నాయని, ఈ పాఠశాలల్లో ఆహారం, పరిశుభ్రత పై ప్రధానంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, యావత్ క్యాబినెట్ ప్రత్యేక దృష్టి పెట్టిందని , అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫుడ్ పాయిజనింగ్ వంటి సమస్యలు తలెత్తకూడదనే మెస్, కాస్మోటిక్స్ చార్జీలను ప్రభుత్వం పెంచిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఫుడ్ పాయిజన్, అపరిశుభ్రత వంటి అంశాలకు తావు లేకుండా కార్యాచరణ ప్రణాళిక రూపొందించడానికి సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని తెలిపారు.జిల్లా కలెక్టర్ హనుమంత రావు మాట్లడు తూ డేటా ఎంట్రీ గురించి మాట్లాడుతూ సేకరించిన సర్వే వివరాలను పక్కాగా ఆన్ లైన్ లో నమోదు చేసేందుకు సరిపడా డేటా ఎంట్రీ ఆపరేటర్ లను తీసుకోవడం జరిగిందని,జిల్లా, మండల స్థాయి అధికారుల పర్యవేక్షణ లో సర్వే వివరాలు పక్కాగా నమోదు అయ్యేలా తగు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. స్కూల్లో,హాస్టల్ లలో మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశాలు జారీ చేయడం తో పాటు, జిల్లా లో ఉన్న అన్ని హాస్టల్ లో... పాఠశాలలో విద్య తో పాటు విద్యార్థులకు మెనూ ప్రకారం పోషక విలువలతో కూడిన పౌష్టికాహారం అందేలా తగు జాగ్రత్త లు తీసుకుంటామని తెలిపారు.




# యువత ఐక్యత క్రమశిక్షణ మార్గాన్ని అన్వేషించాలి

*బీబీనగర్ నవంబర్ 24, ప్రభాతవార్త :*

విద్యార్థులు ఐక్యత క్రమశిక్షణ మార్గాన్ని అన్వేషించాలని, తద్వారా దేశం యొక్క ఎదుగుదల శ్రేయస్సుకు సహకరించాలని తెలంగాణ సాంఘిక సంక్షేమ సైనిక మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జి. నిరూప పేర్కొన్నారు. మండల పరిధిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ సైనిక మహిళా డిగ్రీ



కళాశాలలో ఆదివారం ఎన్ సి సి దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాక ఆవిష్కరణ చేసి ఎన్ సీసీ క్యాండిడేట్స్ కవాతు నిర్వహించారు. ఎన్ సి సి సాధించిన విజయాలను పవర్ పాయింట్ లో ప్రదర్శించారు. ఈ సందర్భంగా క్రీడా పోటీలను నిర్వహిం చారు. ప్రిన్సిపాల్ జి. నిరూప మాట్లాడుతూ భవిష్యత్తును ఉద్దేశించి మీరే దేశ వర్తమానంలో ప్రతిభావంతులు కావాలని అభివర్ణించారు. అన్ని రంగాల్లో ఉన్నతమైన స్థానంలో ఉండాలని భారత పౌరులుగా ఎదిగి కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే. శ్రీలత, ఏ. ప్రతిభ, డాక్టర్ బి. రజిత, అధ్యాపక బృందం, ఫిజికల్ డైరెక్టర్, ఆర్మీ ఏడిఐలు విద్యార్థులు పాల్గొన్నారు.



# జ్యోతిరావు పూలే ,సావిత్రిబాయి పూలే ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

*గుండాల నవంబరు 24 ప్రభాతవార్త*

జ్యోతిరావు పూలే ,సావిత్రిబాయి పూలే ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి్త: అణగారిన వర్గాలకు జ్ఞాన సమపార్జనకు ప్రతీకగా నిలిచిన మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే ల ఆశయాలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు,ప్రముఖ న్యాయవాది ఎం.ఏ రహీం, మాజీ జెడ్పి వైస్ చైర్మన్ గడ్డమీది పాండరీలు అన్నారు.ఆదివారం గుండాల మండల కేంద్రంలో జ్యోతిరావు బాబు పూలే ,సావిత్రిబాయి బాబు పూలే విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడారు. .ఈ సందర్భంగా వారు మండల కేంద్రంలో జ్యోతిరావు పూలే ,సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి కొబ్బరికాయ కొట్టి విగ్రహ నిర్మాణ పనులు ప్రారంభించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆశాజ్యోతులైన మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే విగ్రహాలు ప్రారంభించుకోవడం ఈ ప్రాంతవాసుల ఐక్యతకే నిదర్శనమని కొనియాడారు .జ్యోతిరావు పూలే ఆనాడు పడ్డ కష్టాలు సమాజంలో ఎదుర్కొన్న సమస్యలు సమాజంలో జరుగుతున్న మహిళల పట్ల అవహేళన తీసుకొని తన భార్యకు చదువు చెప్పించి ఉపాధ్యాయురాలుగా మహిళలకు ప్రత్యేక పాఠశాల ఏర్పాటు చేసి చదువు చెప్పించి సమాజంలో ఎనలేని సేవలందించిన మహిళగా ఆనాడే మహాత్మా బిరుదు పొందిన వ్యక్తులని వారి సేవలను కొనియాడారు.ఆనాది నుండి నేటి వరకు సమాజంలో జరుగుతున్న మార్పులు వీరు చేసిన త్యాగాల వలన సమాజంలో ఇంత మార్పు వచ్చిందని, వీరి విగ్రహాలు ఏర్పాటు చేసుకొని వారి ఆశయాలను కొనసాగించడానికి నేటి సమాజం కృషి చేయాలన్నారు. రాజకీయాలకు తావు లేకుండా ఇలాంటి మహాత్ముల విగ్రహాలు ఏర్పాటు చేసి వారి ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విగ్రహ నిర్మాణ కమిటీ చైర్మన్ నల్ల సోమ మల్లయ్య, పిఎసిఎస్ చైర్మన్ లింగాల భిక్షం ,చిందం వరలక్ష్మి,ఎండి షర్ఫుద్దీన్, చిందం ప్రకాష్,సూదగాని రామచంద్రయ్య, మద్దెపురం రాజు,దేవన బోయిన లింగయ్య, ఐలయ్య, దంతూరి మల్లయ్య, నాగేల్లి రమేష్ ,ప్రభాకర్, బట్టు కొండలరావు, పో డిచేటి వెంకన్న, అన్నపర్తి రాజమల్లు, అన్నపర్తి యాదగిరి ,ఆవుల సురేందర్, సిరిపురం దశరథ ,దాసగాని చంద్రయ్య, ఉప్పుల దశరథ ,బొమ్మగాని రాజు,ఎండీ.ఉస్మాన్,ఏలికట్టే ప్రశాంత్,బిజిలి లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు



# నిబద్ధత ,చిత్తశుద్ధికే పట్టం కట్టిన కాంగ్రెస్ అధిష్టానం

# మార్కెట్ కమిటీ చైర్మన్ గా విమలా వెంకటేశ్వర్లు

*గుండాల ,నవంబర్ 24 ప్రభాతవార్త :*

నిబద్ధత ,చిత్త శుద్ధి,అనుభవానికి పట్టం కడుతూ మోత్కూర్ మార్కెట్ చైర్మన్ గా గుండాల మండలం అనంతారం గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ నూనెముంతల విమలావెంకటేశ్వర్లను నియమిస్తూ కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయం తీసుకోవడంతో ఆదివారం నియామక ఉత్తర్వులు జారీ అయ్యాయి. దశాబ్దాల కాలం నుండి కాంగ్రెస్ పార్టీలో చురుకైన పాత్ర పోషిస్తూ అంచలంచలుగా ఎదుగుతూ అనేక పదవులు నిర్వహించారు .నూనె ముంతల విమల వెంకటేశ్వర్ల మామ నూనెముంతల నర్సింహులు 30 సంవత్సరాల పాటు గుండాల మండలం అనంతార గ్రామ పంచాయతీకి సర్పంచిగా విశిష్ట సేవలు అందించి ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్నారు. విమలా వెంకటేశ్వర్ల భర్త అయిన నూనె ముంతల వెంకటేశ్వర్లు 1996 నుంచి 2001 వరకు గుండాల మండల పరిషత్ అధ్యక్షులుగా, విమల వెంకటేశ్వర్లు 2001 నుంచి 2006 సంవత్సరం వరకు గుండాల ఎంపీపీగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. స్వర్గీయ ఉప్పునూతల పురుషోత్తమ రెడ్డి ఆశీస్సులతో అనేక క్రియాశీల బాధ్యతలు నిర్వహించిన విమలా వెంకటేశ్వర్లు ఉప్పునూతల శాసనసభ్యునిగా కొనసాగిన పర్యాయములో పిసిసి సభ్యులుగా నియామకం అయ్యారు. అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ అటు పార్టీకి ఇటు ప్రజలకు మెరుగైన సేవలందిస్తూ ప్రజల ఆదరాభిమానాలను చూరగొన్నారు. గత కొన్ని రోజులుగా మోత్కూర్ మార్కెట్ యార్డు నియామకంలో నెలకొన్న ఉత్కంఠతకు తరలిస్తూ ఆదివారము ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వెలుబడడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో సంబరాలు అంబరాన్ని అంటాయి. వివాద రహిత కుటుంబం నుంచి మోత్కూర్ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గా విమల వెంకటేశ్వర్లు నియమించడం పట్ల రాజకీయ మేధావులు సైతం హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా తన నియమకానికి కృషి చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ,ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ తో పాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డికి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు,డిసిసి ఉపాధ్యక్షులు ద్యాపకృష్టారెడ్డి ,డిసిసి ప్రధానకార్యదర్శి కోలుకొండ యాదగిరి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వీరసరపు యాదగిరి గౌడ్ ,గుండాల, ఆత్మకూరు, మోత్కూరు ,అడ్డగూడూరు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలూరి రాంరెడ్డి ,యాస లక్ష్మారెడ్డి ,వంగాల న త్యా నా రా య ం ణ , పొలబోయిన లింగయ్య లకు, పార్టీ సీనియర్ కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు నూనెముంతల విమలా వెంకటేశ్వర్లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.






# సిపిఎం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి

## -రాష్ట్ర కమిటి సభ్యులు డబ్బీకార్ మల్లేష్

*మిర్యాలగూడ, నవంబర్ 24 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణంలో డిసెంబర్ 3,4,5 తేదీల్లో జరిగే సిపిఎం జిల్లా 21వ మహాసభలను విజయవంతం చేయాలనిసిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ డబ్బీకార్ మల్లేష్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక సీతారాంపురంలో మహాసభలకరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేసి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20 ఏళ్ల తర్వాత సిపిఎం జిల్లా మహాసభలు మిర్యాలగూడలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పేద ప్రజల కోసం నిరంతరం పోరాటం చేసే ఎర్రజెండా జిల్లా మహాసభలు విజయవంతంచేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, డిసెంబర్ 2న స్థానిక ఎన్ఎస్‌పి క్యాంపులో మహాప్రదర్శన భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మహాసభకు పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు హాజరవుతున్నట్లు తెలిపారు. 3,4 తేదీల్లో ప్రతినిధుల సభ బృందావన్‌గార్డెన్‌లోనిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని, మౌలిక సదుపాయాల కల్పన కోసంప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలుకు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, పాండు, అయూబ్, వీరాచారి, గుంటోజు విష్ణు, షరీఫ్ పాల్గొన్నారు.



# అల్పాహార వితరణ నిరంతరం కొనసాగించడం అభినందనీయం

## -మిర్యాలగూడ ట్రాఫిక్ ఎస్ఐ బండి మోహన్‌బాబుయాదవ్

*మిర్యాలగూడ, నవంబర్ 24 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో ప్రతి రోజు రోగుల వెంట వచ్చే సహాయకులకు ఉచిత అల్పాహార వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని మిర్యాలగూడ ట్రాఫిక్ ఎస్ఐ బండి మోహన్‌బాబుయాదవ్ అన్నారు. స్థానికంగా ఆయన మాట్లాడుతూ గత 750 రోజుల నుండి ఈ కార్యక్రమానికి కో-ఆర్డినేటర్‌గా వ్యవహరిస్తున్న డైమండ్ శ్రీనివాస్, లయన్స్‌క్లబ్ టీమ్ లీడర్లను అభినందిం చారు. లయన్ ్స ఇంటర్నేషనల్ జిల్లా 320 అధ్వర్యంలో మీల్స్ అన్ వీల్స్ ద్వారా లయన్స్‌క్లబ్ మిర్యాలగూడ వనిత డైమండ్ ద్వారా కాడింగు సైదులు సతీమణియాదమ్మ, దాసరి నర్సింహ్మనాగమ్మ, చెల్లెలు మంగతాయాల దాతృత్వం రెండు మిర్యాలగూడ మెయిన్ క్లబ్‌లు మీల్స్ అండ్ మీల్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌లీడర్స్ కోల సైదులుముదిరాజ్, బిఎంనాయకుడు, సింగ రాంబాబు, రాంరెడ్డి, గట్టు సేవత, మధు, స్వప్న, విజయ, మాధవివెంకటేశ్వర్లు, నాగభూషణం, ఐ టెక్నీషియన్ రమేష్, తారాసింగ్ తదితరులు పాల్గొన్నారు.




# అర్థ శతాబ్ధ అ 'అపూర్వ' కలయిక..పరిమళించిన ఆత్మీయత

*మిర్యాలగూడ, నవంబర్ 24 ప్రభాతవార్త*

సుమారు అర్థ శతాబ్దం తర్వాత ఆత్మీయ మిత్రులందరు ఒకే వేదికపై కలిశారు. 1973–1975 విద్యా సంవత్సరంలో బైపిసి, ఎంపిసివిభాగాల్లో ఇంటర్మీడియట్ విద్యనభ్యసించిన 40మంది పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం ఆదివారం స్థానిక ప్రభుత్వజూనియర్ కళాశాలలో జరిగింది. వందేమాతరంతో ప్రారంభమైన ఈ కార్యక్రమం దివంతులైన అధ్యాపకులు, సహచర విద్యార్థులకు శ్రద్దాంజలిఘటించి పరిచయ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కళాశాలలో విద్యనభ్యసించే సమయం నాటి జ్ఞాపకాలను చిలిపి పనులను గుర్తు చేసుకుంటూ, ప్రస్తుత కుటుంబాల పరిస్థితి, ఆరోగ్య విషయాలను తదితరములను పరస్పరంపంచుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్యనందించిన కళాశాల అభి వృద్ధికి విరాళాలను ప్రకటించారు. అనంతరం ప్రిన్సిపల్‌ను, ప్రత్యేక అధ్యాపక బృందాన్ని సనా్మనించారు. వందన సమర్పణతో కార్యక్రమం ముగిసినట్లు నిర్వాహకులు గజ్జి మోహన్ తెలి పారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు నూకల హన్మంతరెడ్డి, జె.ల క్ష్మారెడ్డి, హేమా సుం దర్గ్యా, బివి రంగారెడ్డి,వాజిద్, రామిరెడ్డి, పి.శేఖర్, టి.కృష్ణయ్య, జి.దయాకర్‌రెడ్డి పాల్గొన్నారు.



# కస్తూర్బా బాలికల విద్యాలయం పరిశీలన

*త్రిపురారం ప్రభాతవార్త:*

మండలంలోని కంప సాగర్ ఆదర్శ పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్న కేజీబీవీ పాఠశాలను ఆదివారం తహసీల్దార్ గాజుల ప్రమీల, ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి, మండల విద్యాధికారి రవి నాయక్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా వారు పాఠశాల పరిసరాలను పరిశీలించి, విద్యార్థి నీ లకు అందజేస్తున్న మెనూ వివరాలతో పాటు, వారి ఆరోగ్య స్థితిగతులపై విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు స్టాక్ రిజిస్టర్,విద్యార్థినుల హెల్త్ రిజిస్టర్, వంటగదిని, బియ్యం నాణ్యతను,తితిశిధి లో భాగంగా జరుగుతున్న వాటర్ సంపు తదితరములను పరిశీలించిన అనంతరం వారు మాట్లాడుతూ పాఠశాల పరిసరాల పరిశుభ్రత తో పాటు, విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. విద్యార్థినిల నమోదు 100 ఉండగా ప్రస్తుతం 60 మంది ఉండటం పట్ల ఆరా తీశారు. విద్యార్థినిల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించేందుకు ఏఎన్ఎంలు నిరంతరం అందుబాటులో ఉంచాలని, విద్యార్థినుల వ్యక్తిగత పరిశుభ్రత, చదువు పట్ల వారి అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరుచుకునేలా ప్రత్యేకంగా చొరవ చూపాలన్నారు. విద్యార్థినుల కు విద్య వలన కలిగే ప్రయోజనాలు తదితర అంశాలను వివరించారు. బియ్యం, ఆరపదార్థాల తయారీలో నాణ్యతలో రాజీ పడేది లేదని పాఠశాల ప్రత్యేక అధికారి విజయలక్ష్మి కి సూచించారు.






# జన్మదిన వేడకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్

*మిర్యాలగూడ, నవంబర్ 24 ప్రభాతవార్త*



మిర్యాలగూడ మండలం లక్ష్మీపురం మాజీ ఎంపిటిసి అవుల రజితదేవేందర్‌రెడ్డి కుమారుడు కార్తీక్‌రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా ఆదివారంనిర్వహించిన అయ్యప్పస్వామి పూజా కార్యక్రమాల్లో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) కుటుంబ సమేతంగాపాల్గొన్నారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి ప్రత్యేక పూజలో పాల్గొని స్వామి వారికి పూజలు నిర్వహించారు. అనంతరం జన్మదినం జరుపుకుంటున్న కార్తీక్‌రెడ్డిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పట్టణ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పు సైదులు, నాయకులు రవీందర్‌రెడ్డి, గడగోజు ఏడుకొండలు, సిద్దునాయక్,

# పర్యావరణహితం కోరే లక్ష్యంతో..2లక్షల విత్తనాల సేకరణ

*మిర్యాలగూడ, నవంబర్ 24 ప్రభాతవార్త*



వాతావరణ కాలుష్యాన్ని తగ్గించే పర్యావరణహితం కోరే లక్ష్యంతో సామాజిక బాధ్యతగా యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పచ్చని చెట్ల విత్తనాలను చల్లడం ప్రారంభించారు. మిర్యాలగూడ పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన యువత 1లక్ష విత్తనాలు చల్లి 2లక్షల విత్తనాల సేకరణ శనివారంతో పూర్తయింది. అవిరెండ్ల సందీప్‌కుమార్, దైద శ్రీనివాస్, ఉబ్బపల్లి పవన్, కందికంటి విష్ణుల అధ్వర్యంలోయువత కోతుల బెడద నివారించేందుకు వాటికి చెట్ల ద్వారానే ఆహారాన్ని అందించే లక్ష్యంతో పట్టణంలోకి అద్దంకి నార్కట్‌పల్లి ప్రధాన రహదారిబైపాస్ వెంట సుమారు 70 వేల సీతాఫలం విత్తనాలు సేకరించారు. అదే విధంగా రెండు లక్షల పొగడ, క్యాషియో ఫిస్టులా, వెలగ విత్తనాలు, సుబాబుల్, ఉసిరి, నిమ్మ గుల్మోహార్ తదితర విత్తనాలను సేకరించి మిర్యాలగూడ మండలం అవంతీపురం గుట్టలతో పాటు, పలు ప్రాంతాల్లోచల్లినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కె రూహిద్, ఉబ్బపల్లి పవన్, దైద పవన్, ఉబ్బపల్లి రాజ్‌కుమార్,దైద శ్రీకాంత్, కొత్తపల్లి మణి తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల ఆత్మీయ సమ్మేళనం సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు

### మహిళా ఉపాధ్యక్షురాలు ఇంజమూరి లలిత

*మిర్యాలగూడ నవంబర్ 24 ప్రభాతవార్త :*

మాదిగ, మాదిగల ఉప కులాల ఆత్మీయ సమ్మేళనం సభకు మిర్యాలగూడ నియోజకవర్గం నుండి భారీ ఎత్తున తరలివచ్చి న, మాదిగ సోదరులకు, మాదిగ మహిళ లకు,వివిధ హోదాలలో, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి లో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ, ఎస్ సి లలో, జనాభా ప్రాతిపదిక న వర్గీకరణ జరిగినప్పుడే, మాదిగ బిడ్డలకు, రిజర్వేషన్ ఫలాలు అంది ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని. ఉద్యోగం పొందడం, రిజర్వేషన్ పొందడం మనకు రాజ్యాంగం ద్వారా అంబేద్కర్ కల్పించిన హక్కు అని మానవాట మనకు దక్కాలంటే ఎస్ సి, వర్గీకరణ జరగాలని, అందుకు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాలని. లేని పక్షం లో, (ఎమ్ ఆర్ పి ఎస్ ) ఆధ్వర్యంలో ఉద్యమాలు తప్పవని, మాదిగల పక్షాన, మిర్యాలగూడ మహిళా కాంగ్రెస్ పార్టీ, ఉపాధ్యక్షురాలు ఇంజమూరి లలిత మాదిగ మాట్లాడారు. కార్యక్రమం లో, మామిడి నాగమని, ఎలీషా, చిత్రం ఉమా తదితరులు పాల్గొన్నారు.



## కమ్యూనిస్టుల త్యాగాలు మరవలేనివి

తిరుమలగిరి నవంబర్ 24 (ప్రభాతవార్త):

దేశంలో కమ్యూనిస్టుల పార్టీల త్యాగాలు మరవలేనివని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు.ఆదివ్నార పార్టీ వంద సంవత్సరాల శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా తిరుమలగిరి మండల కౌన్సిల్ సమావేశం తొండ గ్రామంలో ఇక్బాల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర ఉద్యమంలో కీలకపాత్ర పోషించి, ఎన్నో నిర్బంధాలను ఎదుర్కొని, దేశవ్యాప్తంగా అనేక ప్రజా సంఘాల నిర్మాణం చేసుకొని అనేక పోరాటాలు చేసి, ప్రాణ త్యాగాలు చేసి ఎన్నో హక్కులు సాధించుకున్న పార్టీ అన్నారు.పార్టీ. నాటి నుండి నేటి తెలంగాణ మలిదశ ఉద్యమాల వరకు కమ్యూనిస్టు పార్టీ కృషి మరవలేనిదన్నారు. జిల్లావ్యాప్తంగా శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకుని నల్లగొండలో డిసెంబర్ 30న జరుగు బహిరంగ సభను జయప్రదం చేయడానికి పార్టీ శ్రేణులంతా ఎర్ర దళములు కదిలి రావాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల హామీలు అమలు



చేయలేని పక్షంలో ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. రైతులు మిల్లుల్లో విక్రయించిన ధాన్యానికి కూడా 500 బోనస్ అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్లముల యాదగిరి,ప్రజానాట్యమల జిల్లా అధ్యక్షులు జంపాల మల్లయ్య, మండల కార్యదర్శి ఎండి ఫయాజ్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్, రైతు సంఘం జిల్లా నాయకులు జంపాల శ్రీనివాస్, మండల కార్యవర్గ సభ్యులు పి వెంకన్న,మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలు జంపాల స్వరూప, శాఖ కార్యదర్శి కనుక అశోక్, ఎల్లమ్మల కొమురెల్లి తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### పి ఏ సి ఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి

నూతనకల్.. నవంబర్ 24 (ప్రభాతవార్త (ప్రభాత.

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకో వాలని పి ఎ సి ఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని మా చిన్న పెల్లి పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అదనంగా సన్న రకం ధాన్యానికి క్వింటాకు 500 రూపాయల చొప్పున బోనస్ ఇవ్వడం జరుగుతుందని,రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని రైతులను కోరారు.ఈ కార్యక్రమంలో. సురిగి రామచంద్రు



రవి రా మల్లు సైదులు మల్లయ్య కొనుగోలు కేంద్రం నిర్వాహకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనప్రజా విజయోత్సవాలు పై కళాజాత ప్రదర్శన

నూతనకల్.. నవంబర్ 24 (ప్రభాతవార్త..

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని కాంక్షించి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను, పనులను తెలియజేస్తూ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని చిల్పకుంట్ల, తాళ్ల సింగారం గ్రామాలలో ఆదివారం తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు తమ కళారూపాలు ప్రదర్శించారు.ఈ సందర్భంగా ప్రభుత్వం అమలుచేస్తున్న 6 గ్యారంటీలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,500 రూపాయలకు గ్యాస్ సిలిండర్,రైతు భరోసా,స్కిల్ యూనివర్సిటీ రెసిడెన్షియల్ స్కూల్స్,రైతులకు రెండు లక్షల రుణమాఫీ,200 యూనిట్ల ఉచిత కరెంట్,యువతకు ఉద్యోగాలు, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్, స్వయం సహాయక సంఘాలకు నిధులు,గిరిజన శిక్షణ ఉపాధి కేంద్రాలు వంటి అనేక రకాల అభివృద్ధి పథకాలను గురించి కళారూపాల ద్వారా ప్రజలకు



తెలియజేస్తున్నట్లు కళాకారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు గిలకత్తుల సుధాకర్,గంగారాం,రవిశర్మ, సాంస్కృతిక సారథి టీం లీడర్ ఈర్ల సాయి,గద్దం ఉదయ్,వెన్నెల నాగరాజు,పాలకుర్తి శ్రీకాంత్, మాగి శంకర్,పాక ఉపేందర్, మేడిపల్లి వేణు,గజ్జి మంజుల, సిరిపాంగి రాధ,మల్లెపాక శిరీష, అంగన్వాడీ టీచర్లు,ఆశా కార్యకర్తలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### యంఏయం స్కూలుకు గేటును ప్రధానం చేసిన పూర్వ విద్యార్థులు

సూర్యాపేట నవంబర్ 24 (ప్రభాతవార్త):

జిల్లా కేంద్రం లో యం ఏ యం పాఠశాల లో (19861987) పదవ తరగతి వరకు చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో గేట్లు లేక ఇబ్బంది పడటం తెలుసుకొని తమ వంతు సహాయంగా పాఠశాలకు గేటు చేపించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్,ఏసిపి నాగేశ్వరరావులు పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో స్నేహితుల పాత్ర ఎంతో కీలకం, ఆట పాటలు, చిల్లర పనులు కష్టం సుఖం ఇలా ఏదైనా కాని అన్నింట్లో మన వెన్నంటే ఉండి సపోర్ట్ చేసేది ఒక స్నేహితులు మాత్రమే అని అన్నారు. అందరి కన్నా మన జీవితంలో చెరగని ముద్ర వేసేది పదవ తరగతి వరకు చదువుకున్న స్నేహితులు మాత్రమే నని వారితో ఉన్న జ్ఞాపకాలు ఎన్నటికి మరచిపోలేని మరుపు రానివని,పదో తరగతి తర్వాత దూరమైన అలాంటి స్నేహితులను మళ్లీ 38 ఏళ్ల తర్వాత అందరు ఆత్మీయ సమ్మేళనం పేరుతో కలుసుకుంటే ఎంత ఆనందంగా ఉందన్నారు... అలా కలిసి జ్ఞాపకాలు నెమరేసుకున్న వారే సూర్యాపేట జిల్లా కేంద్రం లోని యం ఏ యం ఉన్నత పాఠశాలలో చదివిన 19861987 పదవ తరగతి బ్యాచ్ సూర్యాపేట జిల్లా కేంద్రంలో



యంఏయం ఉన్నత పాఠశాల లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆత్మీయుల మధ్య జరుపుకున్నారు. 38 సంవత్సరాల క్రితం పదవ తరగతి వరకు చదివి విడిపోయిన విద్యార్థులు ఈరోజు ఆత్మీయ పలకరింపుల మధ్య, ఉద్వేగ భరితంగా ఒకరికొకరు ఆలింగనం చేసుకుని క్షేమ సమాచారాలు తెలుసుకొని చాలా సంతోషంగా గడిపారు. ఈ సందర్భంగా అప్పుడు విద్యా బుద్ధులు నేర్పిన గురువులను గుర్తు చేసుకున్నారు. మాతో పాటు చదువుకున్న కొంతమంది స్నేహితులను ఆహ్వానించి పిలవడం జరిగింది. వారు మాట్లాడుతూ చిన్ననాడు చదివి విడిపోయిన ఆపూర్వ ఘట్టానికి మమ్మల్ని ఆహ్వానించి పిలిచినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తమతో పాటు చదువుకున్న జానిమియా చనిపోవడం తో ఆకుటుంబానికి ఆసరగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో పూర్వ విద్యార్థులు వెలుగు నాగార్జున వాస కృష్ణ సాయి కృష్ణ బండ్ల రవి ఒరుగంటి రామ్మూర్తి గందూరి కృష్ణ విజయలక్ష్మి రాంబాయి వరలక్ష్మి రాధా సరళ ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట వార్త

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ

తిరుమలగిరి నవంబర్ 24 (ప్రభాతవార్త).



వెలిశాలగ్రామంలోసాకిరాములమ్మకు40,000రూపాయిలు, ముఖ్య మంత్రి సహనిది నుండి తుంగతుర్తి అది శాసనసభ్యులు మందుల సామేల్ సహకారం తో . కుంభం సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో చెక్ ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చెరుకు వేణు రావు మర్రి సోమిరెడ్డి మర్రి విరారెడ్డి కుంభం ఉప్పలయ్య గూడూరు శివ, అలకుంట్ల సంపత్ బొమ్మెరా యాకన్నా మరోజు మల్లయ్య గౌడిచర్ల కాంతయ్య సట్టు శంకర్ కుంభం కార్తిక్ బొడ్డు కృష్ణయాదవ్ వారి కుటుంబం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఈ నెల 26న జిల్లా జనరల్ బాడీ సమావేశం ముఖ్య అతిథిగా హాజరుకానున్న మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి

సూర్యాపేట నవంబర్ 24 (ప్రభాతవార్త):

జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఈనెల 26వ తేదీన జరగనున్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా సన్నాహక సమావేశాన్ని



విజయవంతం చేయాలని టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆదివారం సాయంత్రం ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ జాతిపిత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన దీక్ష దివాస్ 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించే కార్యక్రమాలకు సంబంధించి ఈనెల 26న ని4వహించనున్న జిల్లా స్థాయి సన్నాక సమావేశ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి హాజరుకానున్నారని తెలిపారు. ఈ సన్నాహక సమావేశానికి జిల్లా వ్యాప్తంగా ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నేతలు, బిఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఆయనతోపాటు బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణ గౌడ్, నాయకులు ఉప్పల ఆనంద్, నెమ్మది భిక్షం, బాషా, ముద్ద మధుసూదన్ రెడ్డి, రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచంలు పంపిణీ

హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 24 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలోని కౌండిన్య ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం జరిగిన ప్రజా పాలన విజయోత్సవ బహిరంగ సభలో గౌడ ఈత కార్మికులకు రాష్ట్ర భారీ నీటిపారు దల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్ ఎకుమార్‌రెడ్డి కాటమయ్య రక్షణ కవచంలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరిండెంట్ కె.లక్ష్మణ్‌నాయక్, బిసి వెల్ఫేర్ ఆఫీసర్ గాలి అనసూయ, ఎక్సైజ్ సిఐ నాగార్జునరెడ్డి, న్యాయవాది కెఎల్ఎన్.ప్రసాద్‌గౌడ్, గౌడ సొసైటి ప్రెసిడెంట్ వల్లపుదాసు కృష్ణగౌడ్, ఎక్సైజ్ ఎస్ఐ జగన్‌మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# జూకంటి అయిలిమల్లయ్య ఆశయాలను సాధిద్దాం

ఆలేరు నవంబర్ 24 ప్రభాతవార్త



సిపిఎం మాజీ కార్యదర్శి జూకంటి ఐలి మల్లయ్య ఆశయాలను సాధించాలని అని యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. ఆదివారం ఆలేరు మండలం టంగుటూరు గ్రామం లో గ్రామ నికి కామ్రేడ్ జుకంటి ఐలి మల్లయ్య స్థూపాన్ని ఆవిష్కరించి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భ ంగా అయన మాట్లాడుతూ. టంగుటూరు గ్రామం పోరాటాలకు పుట్టినిల్లు అని ఎందరో వీరులనుగన్న పోరాటాల గడ్డ టంగుటూరు అని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు తిప్పి కొట్టి ఎర్రజెండా నాయకత్వం లోకి రావాలని తెలిపారు. ముందుగా సిపిఎం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం సీపీఎం టంగుటూరు గ్రామ సహాయ కార్యదర్శి కూరాకుల మల్లికార్జున్ . సీపీఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్, జిల్లా నాయకులు లీతి ఇక్బాల్, మండల నాయకులు సుదగాని సత్యరాజయ్య, నల్లమాస తులసయ్య,రావణ్,గ్రామ కార్యదర్శి మడిపెల్లి ఉప్పలయ్య, నాయకులు ఎలగందుల రాములు,ఘనగాని మల్లేష్,గ్యార అశోక్ మాదని నవీన్, నల్లమాసా ఉదయ్, జూకంటి అయిలి మల్లయ్య గారి కుమారులు జూకంటి సిద్దులు, జూకంటి అంజనేయులు తదితరులు పాల్గొన్నారు

# సోమప్పకు పాదయాత్ర భక్తులకు అన్నదానం

నేరేడుచర్ల, నవంబర్ 24(ప్రభాతవార్త)

నేరేడుచర్ల మండలంలోని అతి పూరాతణమైన సోమప్ప సోమేశ్వర ఆలయానికి మిర్యాలగూడలోని వినాయక గుడి నుండి పాదయాత్ర చేస్తూ ఆలయానికి చేరిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలోని సోమేశ్వరునికి ఆలయ పూజారి ఇరువంటి శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చిత్తనూరు సత్యనారాయణ, రచ్చ బాల నర్సయ్య, రచ్చ సత్యనారాయణ, రచ్చ మధు, రావిరాల శంకర్, రవిరాల లింగయ్య, లోడంగి లక్ష్మయ్య, పగిడిమర్రి సోములు, మాలోతు బాలమణి, సైదులు, గోపాలకృష్ణ, అఖిల్ పాల్గొన్నారు.



# బీర్ల ఐలయ్యకు మంత్రి పదవిని ఇవ్వాలి

తుర్కపల్లి నవంబర్ 24 ప్రభాత వార్త



ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలని ఓబీసీ జిల్లా కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య ఐలయ్య అన్నారు. ఆదివారం తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలో ఆయన మాట్లాడుతూ ఆలేరు అపర భగీరధుడు, జల యజ్ఞ సుజల దాత, ఆలేరు ప్రతి గ్రామంలో అని నిత్యం ప్రజల కోసం శ్రమించే నాయకుడు బీర్ల ఐలయ్యకు మంత్రి పదవిని ఇవ్వాలని అన్నారు .తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి బీర్ల ఐలయ్యకు మనస్పూర్తిగా మంత్రి పదవిని ఇవ్వాలని కోరుకుంటున్నట్టు తెలిపారు

# సన్నల కొనుగోలు కేంద్రం లేక రైతుల అవస్థలు

నాగారం నవంబర్ 24 ప్రభాతవార్త నాగారం



మండల పరిధిలోని ఈటూరు గ్రామం లో ప్రభుత్వం చే ప్రారంభించే సన్నాల ధాన్యం కొనుగోలు కేంద్రం లేక రైతులు అవస్థలు పడుతున్నాము అని ఆదివారం విలేకరుల సమావేశంలో వాపోయారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి కొనుగోలు చేసింది.అదే విధంగా ఈ సంవత్సరం కూడా కొనుగోలు చేస్తారని రైతులు నెల రోజుల కిందట సెంటర్ లో ధాన్యం పోసిన కొనుగోలు చేసే నాధుడే కరువయ్యాడు అని రైతులు వాపోతున్నారు.వర్షం వచ్చింది అంటే ఆరు గాలం పండించిన పంట నీటి పాలు అవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మహిళా సమైక్య మండలి అధికారులు సమాచార లోపం వలన ఇబ్బందులు ఎదుర్కోవలసిన దుస్థితి ఏర్పడిందని అన్నారు. దాదాపు రెండు నుండి మూడు వందల మంది రైతులు ధాన్యం రాశులు పోసి ఉన్నారు. అధికారులు స్పందించి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు మొగుళ్ల అంజయ్య మొగుళ్ళ పిచ్చయ్య కన్నెబోయిన మల్లయ్య దూది గాని వెంకటయ్య యల వెంకన్న నరసింహస్వామి కిష్టయ్య సోమయ్య నరసింహ సందీప్ సుధాకర్ నాగరాజు సత్యమ్మ మల్లేష్ మహేష్ ధనమ్మ దుర్గమ్మ సత్యమ్మ రమణ తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం

**అభిషేకాలు, జ్యోతి, ప్రజ్వలన, పల్లకి సేవ, అన్నదానం తో పులకించిన భక్తులు అయ్యప్ప శరణు ఘోషతో మార్మోగిన యాదాపేట**

రాజాపేట, నవంబర్ 24 ప్రభాతవార్త



రాజాపేటకు చెందిన ఎస్. వి. గ్రూప్స్, బిల్డర్స్ ఎండి పుల్లూరు ఉపేందర్ గురుస్వామి శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం ఘనంగా సాం్ర పదా యబద్ధంగా నిర్వహించారు . సామూహిక అన్నదాన కార్యక్రమం ఉపేందర్ గురుస్వామి నిర్వహించారు. అయ్యప్ప మాల ధారణ భక్తులకు చేనేత శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.. మున్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు విద్య అభివృద్ధి కోసం పలు కార్యక్రమాలు చేపట్టాలని గ్రామ పెద్దలు పుల్లూరి ఉపేందర్ ను కోరారు. పుల్లూరి నాగభూషణం అనంతలక్ష్మి కుమారుడైన ఉపేందర్ గురుస్వామి మొదటగా తల్లిదండ్రుల ఫోటోల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఆశీర్వాదం పొందారు.ఉపేందర్ చేస్తున్న సేవ ఆధ్యాత్మిక కార్యక్రమాలు అభినందనీయమని భార్గవ గురుస్వామి తెలియజేశారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు జన్మధన్యంగా భావించి సంతోషం వ్యక్తం చేశారు.

# బిర్సా ముండా జయంతి ఉత్సవాలు

తుర్కపల్లి ,నవంబర్ 24 ప్రభాతవార్త



తుర్కపల్లి మండలం జేతురామ్ తండా సంగ్య తండ లో గిరిజనుల హక్కుల పోరాట యోధుడు బిర్సా ముండా 150వ జయంతి ఉత్సవాల నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్తి జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, డబ్ల్యూహెచ్వో స్వరాజ్యం ,ఎం పి ఓ నర్సయ్య, పిఎస్ నాగరాజు, ఫీల్డ్ అసిస్టెంట్ సుజాత ,గిరిజనులు యకులు తదితరులు పాల్గొన్నారు

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన బాల్యమిత్రులు

తుర్కపల్లి ,నవంబర్ 24 ప్రభాతవార్త



తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామానికి చెందిన యాసబోయిన రాజు ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబాన్ని బాల్యమిత్రులు పరామర్శించి 15000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండగా ఉండి సహాయ సహకారాలను అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కానుగంటి రవి యాదవ్ ,జూపల్లి మల్లికార్జున్, ఎంజాల రమేష్ యాదవ్ ,ఏర్పుల పద్మారావు, బంగారు నరసింహ చారి, బేతాళ మల్లేష్ ,తదితరులు పాల్గొన్నారు

# ఆదర్శ వివాహంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు

మోతె.. నవంబర్ 24, ప్రభాతవార్త.

.మండలంలో మామిళ్లగూడెం సుమంగళి ఫంక్షన్ హాల్లో ఆదివారం జరిగిన ఓ ఆదర్శ వివాహానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మిర్యాలగూడెం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిలు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ యువ జంట మండలంలో కర్మాయలగూడెం గ్రామానికి చెందిన నూకల రాంరెడ్డి ఉపేంద్ర దంపతుల కుమారుడు నూకల మహేష్ రెడ్డి ఆదర్శ వివాహం చేసుకొని పలువురికి ఆదర్శంగా నిలిచాడు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఖాసిం, నాగిరెడ్డి వందిరి నాగిరెడ్డి, వేముల పుష్ప,మోతె కాంగ్రెస్ మండల పార్టీ కీసర సంతోష్ రెడ్డి, పలు జిల్లాల కు చెందిన ప్రజా సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీసూర్యదేవునికి ఘనంగా సహస్రనామ అర్చనలు

*మేళ్లచెరువు నవంబర్ 24 ప్రభాతవార్త*

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో, శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో, శ్రీవిజయ గణపతి దే వాలయంలో ఆదివారం కార్తీక మాసోత్స వ కార్యక్రమాల్లో భాగంగా శ్రీసూర్యదేవునికి సహస్రనామ అర్చనలు, అభిషేకములు, కార్తీక దీప ప్రార్థనలు, దైవనామ స్మ రణ భజనలు, గుడి సేవలు, విశేష అర ్చనలు, అభిషేకములు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, నరగిరినాధుని రంగభట్టరాచార్యులు, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్ చ క్రవర్తుల వెంకట



ప్రసాదాచార్యులు, చెటూ ్లరి వాసుదేవా చార్యులు, జోష్యుల శ్రీరామచంద్రమూర్తి, బొర్రా రాజగోపాలం, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్యతోపాటు పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్యవైశ్య వన భోజన కార్యక్రమం

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 24 ప్రభాతవార్త*

కార్తీక పర్వదినంను పురస్కరించుకొని ప్రతి సంవత్సరం మాదిరిగానే పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక కల్వకొలను రామనాథం మామిడి తో టలో కార్తీక వన భోజన కార్యక్రమాలు ఆర్యవైశ్యులు తమ కుటుంబ సభ్యులతో పాల్గొని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మొదట సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు ఆర్యవైశ్యులంతా కుటుంబ సమేతంగా నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్బంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఆర్యవైశ్యులు నిరుపేద కుటుంబాలను ప్రభుత్వం అన్ని రంగాల్లో ఆదుకోవాలని కోరారు. నామినేటెడ్ పదవు ల్లో ప్రాధాన్యత కల్పించాలన్నారు. తెలంగాణలో ప్రముఖ దేవాలయాలైన యాదగిరి లక్ష్మినరసింహస్వామి, భద్రాద్రి రామయ్య, మట్టపల్లి లక్ష్మినరసింహ ఆలయాల్లో గల నామినేటెడ్ పదవుల్లో మొదటి ప్రాధాన్యత ఇచ్చి కేటాయించాలని వారు కోరారు. అనంతరం ఆటపాటల,



సాంస్కృతిక కార్యక్రమాలు పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఓరుగంటి నరసింహారావు, ప్రధాన కార్యదర్శి పొలిశెట్టి లక్ష్మినరసింహారావు, చైర్మన్ గెల్లి అ ర్చన రవి, కుక్కడపు రామ్మోహన్‌రావు, తొడుపునూరి శేఖర్, ఓరుగంటి మట్టయ్య, కౌన్సిలర్ ఓరుగంటి నాగేశ్వరరావు, గజ్జి ప్రభాకర్, గెల్లి అప్పారావు, గుండా రమేష్, చిల్లంచర్ల ఆనంద్, కామిశెట్టి నందయ్య, జిల్లా అధ్యక్షులు మాశెట్టి అనంతరాములు, నీరుమళ్ల నరసింహారావు, పొలిశెట్టి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ వీర్లపాటి గాయత్రి భాస్కర్, ఏలూరి రాంబాబు, బచ్చు రామారావు, పేరూరి అశోక్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

*నేరేడుచర్ల నవంబర్ 24(ప్రభాతవార్త)*

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా మున్నూరు కాపులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి 3 వేల కోట్ల రూపాయల నిధులను కేటాయించాలని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జిల్లేపల్లి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు, ఆయన ఆదివారం నేరేడుచర్ల లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన తెలంగాణ మున్నూరు కాపు వన సమారాధన మహోత్సవంలో పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో, సాధనలో మున్నూరు కాపులు ప్రముఖ పాత్ర పోషించిన విషయాన్ని గుర్తు చేశారు, కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఇప్పటివరకు ప్రత్యేక కార్పొరేషన్ ప్రత్యేక నిధులు విడుదల చేయలేదని పేర్కొన్నారు, ఇటీవల రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య ఆధ్వర్యంలో ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకురాగా అమలు చేస్తామని హామీ ఇచ్చారని స్థానిక సంస్థల ఎన్నికలలోపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు విడుదల చేయకపోతే ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు, మున్నూరు కాపులకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఏర్పడిన తర్వాత కూడా అన్యాయం జరుగుతుందని విచారణ వ్యక్తం చేశారు, ఇటీవల బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రతి జిల్లాకు



2 ఎకరాల భూమి 2 కోట్ల నిధులు విడుదల చేస్తున్నట్లు ప్రకటించినప్పటికీ అమలకు నోచుకోలేదని ఆరోపించారు, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగలమా న్యాయబద్ధంగా జరగాలని ఆకాంక్షించారు, కులదరణ తర్వాత అన్ని వర్గాల వారికి న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు, ఈ సమావేశంలో లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఊసరఘ, రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు ధూళిపాల ధనుంజయ నాయుడు, జిల్లా ఉపాధ్యక్షుడు బాలా వెంకటేశ్వర్లు, పట్టణ గౌరవ అధ్యక్షుడు అంబటి నాగేశ్వరరావు, మండల గౌరవ అధ్యక్షుడు తేరాల వెంకటేశ్వర్లు, పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు వెన్నం సురేష్, తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో సంక్షేమ పథకాల అమలు చేయాలి

*నేరేడుచర్లనవంబర్24( ప్రభాతవార్త)*

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ప్రకటించిన హామీలను చిత్తశుద్ధితో అమలు చేయాలని నేరేడుచర్ల మండల సిపిఎం కార్యదర్శి సిరికొండ శీను కోరారు. ఆదివారం నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్నెలోని అరబండి ఓంకార్ భవాన్ లో జరిగిన సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నవంబర్ 29న సూర్యాపేటలో జరిగే సిపిఎం పార్టీ బహిరంగ సభను ఈనెల 30 డిసెంబర్ 1 తేదీలలో జరిగే ప్రతినిధుల సభలను విజయవంతం చేయాలన కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు పరచాలని,ఇండ్లు ,ఇళ్ల స్థలాలు, పెన్షన్లు, రేషన్ కార్డ్స్, భూ సంబంధిత సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని, రుణమాఫీని పూర్తిస్థాయిలో అమలు చేసి చిత్తశుద్ధిని నేర్పించుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు మర్రి నాగేశ్వరరావు, మచ్చ సోమయ్య, మామిడి నాగ సైదులు, కట్ట మధుబాబు, చలసాని అప్పారావు ,ఆరే వెంకటయ్య, అల్వాల శ్రీధర్, బొప్పని రాణెమ్మ, పాలకూరి రాములమ్మ, పర్షణ బొయిన సైదులు తదితరులు పాల్గొన్నారు



## హుజూర్ నగర్ వార్త

## గౌడ బంధువుల కార్తీక వన భోజనాలు

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 24 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలోని పాత బజార్‌లో గల గౌడ కులస్థులు ఆదివారం కార్తీక వన భోజనాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్బంగా ఫణిగిరి రామస్వామి గుట్ట వద్ద గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్ధ ప్రసాదాలను స్వీకరించారు. కుటుంబ సభ్యులతో కలిసి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే మహిళలకు, చిన్నారులకు క్రీడా పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో గౌడ సంఘం నాయకులు పాలకూరి బాబు, సోమగాని రామన్న, సోమగాని కృష్ణమూర్తి, గుండు వెంకటేష్, నాగార్జున, చెన్నగాని సైదులు, పుల్లెంల విజయ్, సోమగాని లక్ష్మమ్మ, నాగయ్య, నవీన్, సోమగాని వంశ బంధువులు చెన్నగాని, కారింగుల, పాలకూరి, పుల్లెంల, పోలగాని, వల్లపుదాసు, ఐల కుటుంబాల గౌడ సోదరుల కుటుంబాలుపెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం.

*మఠంపల్లి. నవంబర్ 24 ప్రభాతవార్త:*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు ఆదివారం శాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## కార్తీక వనభోజనాలతో ఐక్యత స్నేహభావం పెంపొందుతుంది.

*నేరేడుచర్ల, నవంబర్24( ప్రభాతవార్త)*

కార్తీక వనమహోత్స వాలతో ఐక్యత స్నేహభావం పెంపొందుతుందని ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యుడు చలసాని శ్రీనివాసరావు, ప్రముఖ పారిశ్రామికవేత్త రావులపల్లి ప్రసాదులు అన్నారు, ఆదివారం స్థానిక ఎస్ కె ఎస్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కాకతీయ కమ్మ సంఘం వన భోజన మహోత్సవం లో పాల్గొని మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయ పరిరక్షణతో పాటు ఆధ్యాత్మికత పెంపొందుతుందని పేర్కొన్నారు, మొదట మహిళలు ఉసిరి చెట్టుకు భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ సిద్ధంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు నేరేడుచర్ల, పాలకవీడు, గరిడేపల్లి మండలాల్లోని కమ్మ సంఘం నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని వివిద రకాల ఆట, పాటలతో ఉల్లాసంగా ఉత్సాహంగాగడిపారు. అనంతరం సామూహికంగా బోజనాలు చేశారు. ఈకార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, నాగండ్ల శ్రీధర్, సహకార సంఘం డైరెక్టర్ పాతూరి శ్రీనివాస్, ప్రముఖ న్యాయవాదులు సుంకర క్రాంతికుమార్, సుంకర ప్రదీప్తి, కౌన్సిలర్ నాగవేణి,మాజీ సర్పంచ్ కట్ట రామారావు, నిమ్మగడ్డ సుబ్బారావు, నిమ్మగడ్డ అన్నపూర్ణ, వల్లంపట్ల లచ్చయ్య, నామా సత్యనారాయణ, ప్రసాద్, పారేపల్లి సత్యనారాయణ, శేషగిరి, తిరుపతమ్మ, రవి, సురేశ్, మోహన్రావు, శేఖర్, పచవెంగళరావు, నారాయణ, నాగేవేణి, చలసాని మాధవరావు, చిట్టిబాబు, నాగండ్ల వెంకటేశ్వరావు, అల్లు నాగభూషణం, సతీస్, సావిత్రి శ్రీరాం, కుంకు చిన్నయ్య, కుంకు మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు

# మాలల సింహ గర్జనను జయప్రదం చేయాలి

**మహేశ్వరం కృష్ణయ్య**



చౌటుప్పల్, నవంబర్ 24 ప్రభాతవార్త

హైద్రాబాద్‌లోని పేరెడ్ గ్రౌండ్స్‌లో డిసెంబర్ 1న నిర్వహించతలపెట్టిన మాలల సింహ గర్జనను జయప్రదం చేయాలని మాల మహానాడు నియోజవకర్గ కన్వీనర్ మహేశ్వరం కృష్ణయ్య పిలుపునిచ్చారు. ఆదివారం దండుమల్కాపురం, కైతాపురం, ధర్మోజిగూడెం గ్రామాల్లో సింహ గర్జన విజయవంతం కోసం విస్తృత్త ప్రచారం నిర్వహించారు. వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాలల సింహ గర్జనకు మాలలు లక్షలాదిగా తరలి వచ్చి ఐక్యతను చాటుకోవాలన్నారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన అంశాలపై వివరించారు. ఈ కార్యర్కమంలో మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి ఎడ్ల లింగస్వామి, నాయకులు యనమాల నాగరాజు, తగరం వెంకటేశం, మంత్రి యాదయ్య, వల్లబోతు భాస్కర్, బొంతల రవీందర్, సంగం నర్సింగరావు, వల్లబోతు లక్ష్మయ్య, దౌడి యాదయ్య, బొంతల యువరాజ్, దౌడి యాదయ్య, వల్లబోతు సురేష్, సంగం చంద్రయ్య తదితరులున్నారు.

# ట్రిపుల్ ఆర్ అలైమన్‌మెంట్‌ను శాస్త్రీయంగా చేపట్టాలి



చౌటుప్పల్, నవంబర్ 24 ప్రభాతవార్త

ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ అశాస్త్రీయంగా జరుగుతుందని సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి ఆరోపించారు. ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ భూములు కోల్పోతున్న చౌటుప్పల్, వలిగొండ, భువనగిరి, గజ్వేల్ మండలాల భూ నిర్వాసితుల సమావేశం చౌటుప్పల్‌లోని శుభం ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ లో భూములు కోల్పోతున్న రైతులతో ప్రభుత్వం నేరుగా మాట్లాడాలన్నారు. గత ఆరు నెలలుగా తమ ఉద్యమాలను అంచెల వారిగా చేపట్టడం జరిగిందని, ప్రభుత్వం స్పందించని పక్షంలో మరింత ఉదృతం చేస్తామన్నారు. రైతులు రాష్ట్ర అభివృద్ధికి వ్యతిరేకం కాదని, అలైన్‌మెంట్ శాస్త్రీయంగా జరగాలని, లని పక్షంలో బహిరంగ మార్కెట్‌కు అనుగుణంగా నష్ట పరిహారం చెల్లిస్తూ రైతులను ఒప్పించాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం నాయకులు బూర్గు కృష్ణారెడ్డి, బండారు నర్సింహా, కెవి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతులు తమ హక్కులను పోరాటాల ద్వారానే సాధించుకోవాలని భూ నిర్వాసితులకు ఉపాధి కల్పిస్తూ, భూమికి భూమి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ త్వరలో కలెక్టరేట్ ముందు భారీ ధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, గిర్కాటి నిరంజన్, చిన్నం బాలరాజు, ఢిల్లీ మాధవరెడ్డి, భూ నిర్వాసితులు గోపగోని లక్ష్మణ్‌గౌడ్, మారుపాకల లింగం, దబ్బేటి రాములు, దొనకొండ శంకర్, జాల వెంకటేశం యాదవ్, జంగయ్య, మైసయ్య, నరసింహా, అంజయ్య, వేణు, శ్రీకాంత్, దశరథ, సందగళ్ల మల్లేశం, బోరెం ప్రకాష్‌రెడ్డి, చింతల సంజీవరెడ్డి, చింతల ప్రభాకర్‌రెడ్డి, గజ్వేల్ బోనగిరి మండలాలకు చెందిన రైతులు రావికంటి శ్రీనివాస్, జోసెఫ్, జాల మల్లేశం, కాజా ఉమేర్ తదితరులున్నారు.

# ధాన్యంతో సంపూర్ణ ఆరోగ్యం




సంస్థాన్‌నారాయణపురం, నవంబర్ 24 ప్రభాతవార్త

నిత్యం ధాన్యంతో శారీరక ఆరోగ్యం, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెరుగుతుందని నారాయణపురంలోని శ్రీమాన్ నారాయణ పిరమిడ్ ధ్యాన మందిరం వ్యవస్థాపకురాలు దేశిడి ప్రభావతి అన్నారు. శ్రీమాన్ నారాయణ పిరమిడ్ ధ్యాన మందిరం వార్షికోత్సవం సందర్భంగా శనివారం పెద్ద ఎత్తున ధ్యానులు శాఖాహార ర్యాలీని ఆదివారం నిర్వహించారు. ధ్యాన మందిరం వద్ద సామూహికంగా ధ్యానం చేశారు. కార్తీక వన భోజనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రకృతి సహజంగా ఉండే విశ్వామయ ప్రాణశకిత పిరమిడ్ ఆకారంలో ఎక్కువగా ఉంటుందని తెలిపారు. పిరమిడ్‌లో కూర్చుని ధ్యానం చేస్తే శరీరంలోని 2.72 లక్షల నాడులు శుద్ధి అవుతాయన్నారు. ప్రతి ఒక్కరు శాఖాహారులుగా మారాలన్నారు. పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీస్ మూమెంట్ ప్రతినిధులు దేశిడి నరేందర్‌రెడ్డి, మల్లారెడ్డి, నాగార్జున సాగర్‌లోని తిరుమలనాథ పిరమిడ్ వ్యవస్థాపకులు సతీష్, చిట్యాల పిరమిడ్ వ్యవస్థాపకులు కిరణ్‌కుమార్‌రెడ్డి, పున్న పాండు, కుకట్‌పల్లి ధ్యానీ లక్ష్మీ, పదా మ్రచారి, బాలరాజు, గోపాల్, సత్తయ్య తదితరులున్నారు.

# తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా సదస్సు పోస్టర్ల ఆవిష్కరణ



సంస్థాన్‌నారాయణపురం, నవంబర్ 24 ప్రభాతవార్త

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఈ నెల 26న నిర్వహించే తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా సదస్సును విజయవంతం చేయాలని ఆ సంఘం మండల కన్వీనర్ రాచకొండ రమేష్ కోరారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన ఆ సంఘం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రజక వృత్తిదారులు ఎదురొ ్కంటున్న సమస్యలను ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ నెల 26న భువనగిరిలో పెన్షనర్ల భవనంలో జరిగే ఈ సదస్సుకు తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య హాజరవుతారన్నారు. రజకులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుపై చర్చిస్తామన్నారు. రజకులు సామాజికంగా, రాజకీయంగా ఎదగడానికి ఉపయోగపడే పలు అంశాలను సదస్సులో చర్చిస్తామన్నారు. ఈ సదస్సుకు అధిక సంఖ్యలో రజకులు తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాచకొండ రామచంద్రం, శ్రీను, యాదయ్య, నర్సింహా, జంగయ్య, పరమేష్, చిన్న నర్సింహా, వట్టిపల్లి బుచ్చయ్య, అయితరాజు నర్సింహా, అయితరాజు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# నమిలలో ఘనంగా పుట్టపర్తి సాయిబాబా జన్మదిన వేడుకలు.

రాజాపేట నవంబర్ 24 ప్రభాతవార్త.

రాజాపేట మండలం నమిల గ్రామంలో భగవాన్ పుట్టపర్తి సాయిబాబా జన్మదిన వేడుకలు శనివారం రాత్రి ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరణ, ప్రత్యేక భజన పాటలు, కేక్ కట్ చేసే సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి భక్తులు ప్రజలు పాల్గొన్నారు. పుట్టపర్తి లో జరిగే కార యృక్ర ్మానికి రాజ పేట మ ఒడలం నుండి అధిక స ంఖ్యలో తం ్లి వెళ్లారు. పుట్టపర్తి లో జన్మదిన వేడుకల్లో పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు.






# అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప మాలాదారణ భక్తులకు అన్నదానం

చౌటుప్పల్, నవంబర్ 24 ప్రభాతవార్త



చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఆదివారం పోలిశెట్టి చంద్రశేఖర్‌గుప్తా జ్ఞాపకార్థం ఆయన సతీమణి పోలిశెట్టి రమాదేవి, కుమార్తె రమ్యలు అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కాంశెట్టి భాస్కర్‌గుప్తా గురుస్వామి, తూర్పాటి శంకర్, చింతల సాయిలు, సుక్క సుదర్శన్, తిరందాసు జగన్నాథం, అనంత రామయ్య చౌదరి, పెద్దగోని రమేష్‌గౌడ్, గుండెబోయిన అంజయ్య, కుంటల శశికాంత్, తూర్పాటి వెంకటేశం, పస్తం కృష్ణ, రామకృష్ణ, అలాటిపల్లి మల్లికార్జున్‌రెడ్డి తదితరులున్నారు.

# కొనసాగుతున్న అయ్యప్ప మాలాదారణ భక్తులకు అన్నదానం

చౌటుప్పల్, నవంబర్ 24 ప్రభాతవార్త

చౌటుప్పల్‌లోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప దీక్ష మాల ధారణ స్వాములకు నిత్య అన్నదానంలో భాగంగా 4వ రోజు ఆదివారం ఎర్వ సురేష్-రమ్యశ్రీ దంపతుల కుమారుడు భార్గవ్ రాం ధన దిపేష్, కుమార్తె సుజనిలు అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. దీక్ష సన్నిదానంలో ప్రత్యేక పూజల అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అన్నదాన నిర్వాహకులు తోర్పునూరి నర్సింహా, సన్నిదాన గురుస్వాములు ఉప్పునూతతల నర్సింహా, చెవగోని మహేష్‌గౌడ్, ఐతరాజు శ్రీనివాస్, బత్తుల మల్లేశం, పోల్దాస్ రాజు, మారగోని గణేష్, కళ్లెం నాగరాజు, మేకల అనిల్, మీసాల శ్రీకాంత్, జగన్, చెరుకు రాకేష్, మార్గం శేఖర్, అప్పిడి శేఖర్‌రెడ్డి, శివ, చెవ్వగోని శ్రావణ్, శ్రీకాంత్, గుండు రాజు తదితరులున్నారు.



# ఘనంగా ఎదునోజు నర్సింహాచార్య జయంతి వేడుకలు

చౌటుప్పల్, నవంబర్ 24 ప్రభాతవార్త

మానవ జీవితంలో జ్యోతిష్యం, వాస్తు, పంచాంగాల ప్రభావం ఎంతగానో ఉందని డా॥ఎంఎన్.ఆచార్య అన్నారు. సిద్ధాంత కళా సామ్రాట్ స్వర్గీయ ఎదునోజు నర్సింహాచార్య జయంతి వేడుకలను స్థానిక చందన స్కూల్ ఆవరణలో విపంచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఆయన జ్ఞాపకార్థం పంచాంగ సిద్ధాంతాలు డా॥రథం మదనాచార్యులు, మునగాల యాదగిరి చార్యులకు 2024 సం.రాలకు గాను పంచాంగ కేసరి పురస్కారంతో సన్మానించారు. ఈ కార్యక్రమానకిఇ పంచాంగ సిద్ధాంతాలు అవార్డులను ప్రధానం చేశారు. అందోజు నాగభూషణం అధ్యక్షతన జరిగిన వేడుకల్లో బిజెపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు, విపంచి ఫౌండేషన్ చైర్మన్ అనుముల శ్రీనివాస్, సమన్వకర్త కూరేళ్ల నర్సింహాచారి, రాచకొండ వేణుకుమారాచార్యులు, నాగార్జున సత్యనారాయణ శర్మ, బడుగు శ్రీరాములు, పంతంగి మాదనాచార్యులు, దాసోజు భిక్షమాచారి తదితరులు పాల్గొన్నారు.



# మార్కెట్ యార్డు పాలకవర్గాన్ని నియమిస్తూ ఉత్తర్వులు జారీ

### చైర్మన్ గా నూనె ముంతల విమలా వెంకటేశ్వర్లు

### వైస్ చైర్మన్ గా లింగాల నర్సిరెడ్డి

### ఉత్కంఠతకు తెరదించిన ప్రభుత్వం

*మోత్కూర్ ,నవంబర్ 24 ప్రభాతవార్త :*

గత కొంతకాలంగా అనేక నాటకీయ పరిణామాలు నడమ వాయిదా పడుతూ వచ్చిన యాదాద్రి జిల్లా మోత్కూరు వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం ను నియమిస్తూ ఆదివారం ప్రభుత్వం ఉత్కంఠతలకు తెరదించుతూ ఉత్తర్వులు జారీ చేసింది .మోత్కూరు వ్యవసాయ మార్కెట్ ఆలేరు, తుంగతుర్తి ఎమ్మెల్యేల పరిధిలో ఉండటం, కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో నామినేటెడ్ పదవులు కావడంతో ఆశావహుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో పాలకవర్గం నియామకం వాయిదా పడుతూ వచ్చింది. 2023 ఆగస్టు 15తో బీఆర్ఎస్ ప్రభుత్వంలో గత పాలకవర్గం పదవీకాలం ముగియడంతో 14 నెలలుగా మార్కెట్ కు పాలకవర్గం ఖాళీగా ఉంది. మోత్కూరు వ్యవసాయ మార్కెట్ పరిధిలో మోత్కూరు, అడ్డగూడూరు, గుండాల, ఆత్మకూరు(ఎం) మండలాలు ఉండగా మోత్కూరు, అడ్డగూడూరు మండలాలు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, గుండాల, ఆత్మకూరు(ఎం) మండలాలు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పరిధిలో ఉన్నాయి. రిజర్వేషన్ల రోస్టర్ లో భాగంగా ఈసారి మార్కెట్ చైర్మన్ పదవి బీసీ మహిళకు రిజర్వ్ అయ్యింది. మార్కెట్ పాలకవర్గం నియామకంలో



ప్రభుత్వం రిజర్వేషన్లు అమలు చేస్తుండటంతో చైర్మన్ పదవి రొటేషన్ లో భాగంగా గుండాల మండలానికి చెందిన రాజకీయ నేతలకు అవకాశం కలసి వచ్చింది. ఇద్దరు ఎమ్మెల్యేలు కలిసి ఎట్టకేలకు పాలకవర్గం నియామకం కోసం సభ్యులను ఎంపిక చేసి ప్రభుత్వానికి పంపారు. చైర్మన్ గా గుండాల మండలం అనంతారం గ్రామానికి చెందిన నూనె ముంతల విమలా వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ గా అడ్డగూడూరు మండలం డి.రేపాక గ్రామానికి చెందిన లింగాల నర్సిరెడ్డి (ఓసీ), డైరెక్టర్లుగా గూడెపు కుమార్ (ఎస్సీ మరిపడిగ), పాశం వినోద (జనరల్), పోచం జగన్నాథం (బీసీమోత్కూరు), బొడిగె నర్సింహా (బీసీ), ఎండి. ఖాజా సమీరుద్దీన్ (మైనార్టీమోత్కూరు), వనం బాలకృష్ణ (ఎస్టీమోత్కూర్), బాలెంల విద్యాసాగర్ (ఎస్సీ అడ్డగూడూరు), కొంపెల్లి లలిత (ఎస్సీ పాలడుగు), పన్నాల శ్రీనివాస్ రెడ్డి (ఓసీమోత్కూరు), చిత్తలూరి సోమయ్య (బీసీ), వ్యాపారుల నుంచి సోమ వెంకన్న, బుస్సా రవి లను నియమిస్తూ ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం ప్రారంభించాలి

## కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు

*భువనగిరి రూరల్ నవంబర్ 24 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మున్సిపల్ పట్టణాల్లో ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రారంభించి కూలీలందరికీ పని కల్పించాలని, ఉపాధి హామీ పథకంలో సంవత్సరానికి 150 రోజుల పని దినాలు పెంచి కూలీలకు పని కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సుందరయ్య భవన్ లో జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా వెంకట్రాములు పాల్గొని మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కేంద్రంలో రెండో సారి అధికారంలోకి వచ్చి పేదలను కొట్టి పెద్దలకు పెట్టే విధానాలను పెంచిందనీ, ప్రజా వ్యతిరేక విధానాలను శరవేగంగా అమలు జరుపు తుందని ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళనలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. దేశంలో 5 కోట్ల 80 లక్షల మంది రేషన్ కార్డులు ఉన్న లబ్ధిదారులు ఉంటే రెండు కోట్ల మంది రేషన్ కార్డులు మోడీ ప్రభుత్వం రద్దు చేస్నేందుకు పూనుకున్నదని ఇది దుర్మార్గమైన చర్య అని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక దిక్కు ఆధార్ ప్రామాణికంగా తీసుకోవద్దని స్వయాన సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును సైతం బిజెపి అమలు జరపలేదని రాజ్యాంగ ఉల్లనకు పాల్పడుతుందని వారు విమర్శించారు. పేదలకు ఉపయోగపడే సంక్షేమ పథకాలకు ప్రామాణికంగా ఉన్న రేషన్ కార్డును తీసివేయడం అంటే పేదరికాన్ని, దారిద్యాన్ని పెంచే విధానాలు కావా? అని వారు ప్రశ్నించారు. దీనివలన ఆకలి బాధలు, ఆత్మహత్యలు పెరుగుతాయని అన్నారు. ఇప్పటికే జాతీయ గ్రామీణ ఉపాధి హామీలో 6 కోట్ల మంది ఉపాధి కార్డు లు రద్దు చేశారని, ఉపాధి హామీ చట్టం ప్రకారం పని అడిగిన వారందరికీ పని ఇవ్వాలని చట్టం చెపుతుంటే ఉపాధి నిధులు తగ్గించడం, ఆరు కోట్ల ఉపాధికార్డులు రద్దుచేసి నిధులు తగ్గించేటటువంటి ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేయాలని కుట్రలు చేస్తుందని విమర్శించారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా అన్ని వర్గాల ప్రజలు తిరగబడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ, రాష్ట్ర కమిటీ సభ్యులు రాచకొండ రాములమ్మ, జల్లెల్ల పెంటయ్య, గంగాదేవి సైదులు, జిల్లా సహాయ కార్యదర్శి సిరిపంగి స్వామి, గుంటూరు శ్రీనివాస్ చారి, ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య, కూకుట్ల చొక్కా కుమారి తదితరులు పాల్గొన్నారు.




## 29న జరిగే దీక్ష దివాస్ ను విజయవంతం చేయండి

### బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి

*భువనగిరి రూరల్ నవంబర్ 24 ప్రభాతవార్త :*

ఈనెల 29న జిల్లా కేంద్రంలో నిర్వహించే దీక్ష దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 2009 సంవత్సరంలో నవంబర్ 29న కరీంనగర్ నుంచి బయలుదేరి దీక్ష దివాస్ లో పాల్గొన్న సందర్భంలో ఆయనను ఆరెస్ట్ చేసి ఖమ్మం జైల్లో పెట్టడం, ఆయన ఆరోగ్యం క్షీణించడం , నిమ్స్ హాస్పటల్లో చేర్పించినప్పటికీ దీక్షను కొనసాగించడంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా టిఆర్ఎస్ కార్యకర్తల ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడడంతో డిసెంబర్ 9న కేంద్ర హోం శాఖ మంత్రి చిదంబరం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రకటన చేయడంతో దీక్షను విరమించారని అన్నారు. కేసీఆర్ దీక్ష దివాస్ ను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఈనెల 29న దీక్ష దివాస్ నిర్వహించాలని మాజీ మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు ఈనెల 26న బిఆర్ఎస్ పార్టీ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరుగుతుందని అందరు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్ రెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏ ఒక్క హామీని నెరవేర్చకపోవడంతో తెలంగాణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అన్ని వర్గాలకు అమలు కాని దొంగ హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. దీక్ష దివాస్ ను తెలంగాణ మేధావులు, కళాకారులు , అందరూ పాల్గొని తెలంగాణ సమాజాన్ని మేలుకొల్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సుబ్బూర్ బీరు మల్లయ్య, పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, మండల అధ్యక్షులు జనగాం పాండు, పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ అతికం లక్ష్మీనారాయణ గౌడ్, ఈర్ల కృష్ణ, సుభాష్, నర్సిరెడ్డి, జిల్లా నాయకులు పాల్గొన్నారు.




## హనుమాపురంలో టిడిపి సభ్యత్వ నమోదు

*భువనగిరి రూరల్ నవంబర్ 24 ప్రభాతవార్త :*

భువనగిరి మండలంలోని హనుమపురం గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబోయిన రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి



ముఖ్యఅతిథిగా టిడిపి భువనగిరి పార్లమెంటు కన్వీనర్ కుందార కృష్ణాచారి హాజరై మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు సభ్యత నమోదు కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో టిడిపి పూర్వ వైభవం వచ్చే విధంగా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మండల పార్టీ అధ్యక్షులు కల్లూరు నవీన్, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి రేగు బీరప్ప, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ఎనబోయిన కనకరాజు, గ్రామ శాఖ అధ్యక్షులు ఉడుత నరసింహ లు పాల్గొన్నారు.

## సిపిఐ సీనియర్ నాయకులు అనంతుల యాదగిరి మృతి

*గుండాల నవంబర్ 24 ప్రభాతవార్త:*

సుదీర్ఘ కాలం పాటు భూస్వాములకు వ్యతిరేకంగా నిర్వహించిన పోరాటంలో క్రియాశీల పాత్ర పోషించిన సీనియర్ సిపిఐ నాయకులు అనంతల యాదగిరి ఆదివారం సాయంత్రం చనిపోయారు. గత కొంతకాలంగా ఆయన తీవ్ర అనారోగ్యంతో చికిత్స పొందుతున్నారు. యాదగిరి అందరితో కలగోలుపుగా ఉంటూ సామాన్య పేద ప్రజల అభ్యున్నతి కోసం రాజీలేని పోరాటం చేశారని పలువురు నేతలు కొనియాడారు. అంత్యక్రియలు ఆయన స్వగ్రామమైన గుండాల మండలం మరిపడగ గ్రామంలో సోమవారం మధ్యాహ్నం నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు .మృతునికి ఒక కుమారుడు ఉన్నారు.

## ఈనెల 26న సమగ్ర సర్వే ముగుస్తుంది

*అడ్డగూడూరు, నవంబర్ 24 ప్రభాత వార్త:*

ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఈనెల 26న ముగుస్తుందని ఎంపీడీవో శంకరయ్య ఆదివారం ప్రకటనలో తెలిపారు.. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ సర్వే చివరి దశలో ఉన్నందున వివరాలు నమోదు చేయించుకొని వారు గ్రామపంచాయతీ కార్యదర్శి సంప్రదించారని సూచించారు. మండల ప్రజల్లో ఎవరైనా ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్న తప్పనిసరిగా సర్వేలో వివరాలు నమోదు చేయించుకోవాలని కోరారు. ఈనెల 26 తర్వాత ఎటువంటి ఫిర్యాదులు స్వీకరించబడవని అన్నారు.

## మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా లింగాల నర్సిరెడ్డి

*అడ్డగూడూరు, నవంబర్ 24, ప్రభాతవార్త:*

మోత్కూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా అడ్డగూడూరు మండలం డి.రేపాక గ్రామానికి చెందిన లింగాల నర్సిరెడ్డి ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆదివారం ప్రభుత్వ నుండి ఉత్తర్వులు వెలుపడ్డాయి. మరో ఇద్దరు డైరెక్టర్లుగా మండలానికి చెందిన బాలెంల విద్యాసాగర్, చిత్తలూరి సోమయ్య నియమించబడ్డారు. రైతుల సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన కమిటీ వైస్ చైర్మన్ నర్సిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా పలువురు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## తాజ్ పూర్ లో దేవాదాయ శాఖ కమిటీ నియామకం

*భువనగిరి రూరల్ నవంబర్ 24 ప్రభాతవార్త :*

మండల పరిధిలోని తాజ్ పూర్ గ్రామంలో ఆదివారం మాజీసర్పంచుల అధ్యక్షతన గ్రామ దేవాలయాలు అభివృద్ధి చేయడానికి సమావేశం ఏర్పాటు చేసి కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ గౌరవ అధ్యక్షులుగా మాజీ సర్పంచులు ఒరుగంటి నాగయ్య గౌడ్,బొమ్మరపు సురేష్,అధ్యక్షులుగా డాక్టర్ ర్యకల శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా ఒరుగంటి వేణు, పండుగ కిరణ్, బొమ్మారపు బాలరాజ్, ఒరుగంటి అఖిల్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా ఒరుగంటి రమేష్ గౌడ్ కోశాధికారిగా రాంపలి అరుణ్, గంజి సందీప్ సహాయ కార్యదర్శిగా ఒరుగంటి సుధీర్ గౌడ్,రాంపల్లి అనిల్ సలహాదారులుగా ఒరుగంటి కృష్ణ,రాంపల్లి అజయ్, బింగి పాండు, రాంపల్లి నాగరాజు, గుండ్లపల్లి భరత్, ఒరుగంటి సాయి, కొంపల్లి ప్రసాద్, ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా గ్రామ దేవాలయాలను అన్ని విధాల అభివృద్ధి చేయుటకు కమిటీ పనిచేయాలన్నారు.

# రాష్ట్రంలో ప్రజా పాలన నడుస్తుంది..

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**గత ప్రభుత్వం నూతన మండలాలు ఏర్పాటు చేసి వసతులు మరచింది..**

**మండలంలో రూ 32.97 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి..**

*గరిడేపల్లి(చింతలపాలెం) ప్రభాత వార్త నవంబర్ 24 ::*

రాష్ట్రంలో ప్రస్తుతం ప్రజా పాలన నడుస్తుందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ, భారీ నీటి పారుదల శాఖ మంత్రి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నమస్కరించారు.. అనంతరం చింతలపాలెం మండలంలో సుమారు రూ.32.97 కోట్లతో పలు అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం కొత్త మండలాలు ఏర్పాటు చేసి ఆఫీస్ బిల్డింగ్‌లు నిర్మించడం మరిచారన్నారు ..ప్రజా ప్రభుత్వంలో నూతన మండలాన్ని అభివృద్ధి చేయడంలో భాగంగా మండలంలో నూతనంగా నిర్మించనున్న తహసీల్దార్ కార్యాలయంకు రూ.2.61 కోట్లు, ఎంపిడిఓ కార్యాలయంకు రూ. 2.98 కోట్లు, పోలీస్ స్టేషన్ రూ.2.38 కోట్లు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. చింతలపాలెం నుండి మేళ్లచెర్వు రోడ్డుకు రూ. 10 కోట్లు, కిష్టాపురం క్రాస్ రోడ్డు నుండి పి ఆర్ సిమెంట్ రోడ్డు విస్తరణకు రూ. 15 కోట్లు మంజూరు అయ్యాయన్నారు.. వీలైనంత త్వరగా భవనాల ఏర్పాటు, రోడ్ల ఏర్పాటు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.... అనంతరం కృష్ణ పట్టె ప్రాంతాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ తన హయంలోనే ఈ ప్రాంతం అభివృద్ధి చెందిందని మరొకసారి గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టాక మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నామని వెల్లడించారు. మండలంలోని లిఫ్ట్ లను అన్నింటినీ మరమ్మతులు చేసి చివరి ఆయకట్టు వరకు నీరందించేలా కృషి చేస్తా అన్నారు...ఈ ప్రాంత ప్రజల జీవితాలు బాగుపడి మీ కుటుంబాలు సంతోషంగా ఉండేందుకు ఈ ప్రాంతానికి అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు చేసి అభివృద్ధి పర్చి ప్రజల ఆస్తులు రెట్టింపు చేసేందుకు నిరంతరం కృషి చేస్తా అన్నారు...నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో ఏ మాత్రం రాజీ పడనని, మూడు దశబ్దాలుగా ఈ ప్రాంత ప్రజలు తనను గుండెల్లో పెట్టుకొన్ని చూసుకుంటున్నారని, తన జీవితం ఈ ప్రాంత ప్రజలకు అంకితమని తెలిపారు. కొత్త మండలాల్లో ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించడంలో బిఆర్ఎస్ వైఫల్యం చెందిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మౌలిక సదుపాయాలతో కూడిన భవనాలను నిర్మిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కింది స్థాయిలో అభివృద్ధికి ప్రజాప్రతినిధులుఅధికారులు భాగస్వామ్యం కావాలని కోరారు. నాణ్యత ప్రమాణాలతో పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పినాగేశ్వరావు, హుజుర్నగర్ ఆర్ డి ఓ శ్రీనివాసులు, ఆర్ బి ఎస్ ఈ సత్యనారాయణ రెడ్డి, ఈఈ సీతారాం, డిఈ పవన్ కుమార్, ఏఈ సతీష్ కుమార్,, తహసీల్దార్ సురేందర్ రెడ్డి, ఎంపిడిఓ భూపాల్ రెడ్డి, ఆర్ఐ వాసుదేవరావు, అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్లాల్ పవార్ మాట్లాడుతూ...**

ఈ ప్రాంత ప్రజలకు అన్ని ప్రభుత్వ సేవలు, సంక్షేమ అభివృద్ధి పనులు వేగంగా అందుబాటులోకి తెచ్చేందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని ప్రభుత్వ కార్యాలయాలు, రోడ్లు నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. చింతలపాలెం మండలంలో సి సి ఐ ద్వారా రెండు ప్రతి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని కొనుగోలు కేంద్రాలలో ఏమైనా సమస్యలుంటే పరిష్కరిస్తామని అన్నారు.



## ధాన్యం పరిశీలిస్తున్న మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి.

*హుజూర్ నగర్ రూరల్, నవంబరు24, ప్రభాతవార్త :*

రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు



చేస్తుందని రాష్ట్ర భారీ నీటిపారుదల,పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు .ఆదివారం మండల పరిధిలోని వేపలసింగారంలో ఉన్న దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేసారు.కొనుగోలు కేంద్రంలోని తేమ శాతం యంత్రాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించే లారీలు సకాలంలో సరఫరా చేయక పోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన మంత్రి అధికారులతో ఫోన్లో మాట్లాడి ట్రాన్స్పోర్ట్ విషయంలో రైతుల ఇబ్బంద లు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు ,మండల పార్టీ అధ్యక్షుడు చక్కర వీరారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్ కుమార్ దేశ్ముఖ్, శ్రీనివాస్ రెడ్డి ,పలువురు అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 80 కోట్ల నిధులతో మట్టపల్లి నుండి హుజూర్నగర్ వరకు బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి.

*మఠంపల్లి నవంబర్ 24 ప్రభాతవార్త:*

మట్టపల్లి నుండి హుజూర్నగర్ వరకు 80 కోట్ల నిధులతో చేపట్టనున్న బీటీ రోడ్డు విస్తరణ పనులకు ఆదివారం భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి మఠంపల్లి లో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద నుండి హుజూర్నగర్ వరకు ఎక్కడా లేనివిధంగా బీటీ రోడ్డు విస్తరణ పనులకు 80 కోట్లు మంజూరు చేయడం జరిగిందని రోడ్డు విస్తరణ పనులు పూర్తయితే మఠంపల్లి వ్యాపార పరంగా ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. గతంలోతాను మట్టపల్లి వద్ద హై లెవెల్ బ్రిడ్జి ఏర్పాటు చేయడం జరిగిందని



మండలంలో అనేక లిఫ్టులు సబ్ స్టేషన్ లు ఏర్పాటు చేసి రైతులకు సాగునీటిపరంగా విద్యుత్ పరంగా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చేయడం జరిగిందన్నారు మారుమూల గ్రామాలకు సైతం రోడ్లు వేయించడం జరిగిందని అన్నారు రానున్న రోజుల్లో మండలంలో అనేక అభివృద్ధి పనులు చేయనున్నట్లు ఆయన తెలిపారు ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు ఆయనను గజమాలతో సత్కరించారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవార్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భూక్య మంజు నాయక్ ఆ దూరి కిషోర్ రెడ్డి వల్లందాస్ మహేష్ బచ్చలకూరి బాబు సింగారపు సైదులు ఎల్లారెడ్డి కర్నే వెంకటేశ్వర్లు వీరబాబు గోపయ్య వివిధ శాఖల అధికారులు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

# ఎక్సైజ్ అధికారుల కనుసన్నలలోనే మద్యం దందా

**విస్మూత్న రీతిలో అక్రమార్జనకు తెరలేపిన వైనం**

**అడ్డూ అదుపూ లేకుండా కొనసాగుతున్న మద్యం అమ్మకాలు**

*రామన్నపేట, నవంబరు24 ప్రభాతవార్త*

"రాజు తలచుకుంటే దెబ్బలకు కొదవలేదా"న్న చందంగా సంబంధిత ఎక్సైజ్ అధికారుల అండదండలతో ఇక్కడి వైన్స్ నిర్వాహకులు అక్ర మార్జనకు తెగబడుతున్నారని జగమెరిగిన సత్యంగా స్పష్టంగా కనపడుతుంది. మండల కేంద్రంలో నాలుగు వైన్స్ దుకాణాలుండగా వీటిలో కొన్ని వైన్స్ నిర్వాహకులు గత కొన్ని సంవత్సరాల తరబడి ఈ రంగంలో నిష్ణాతులుగా తయారై అక్రమమద్యాన్ని ఏ విధంగా సరఫరా చేయాలన్న టార్గెట్‌ను దిగ్విజయంగా ఛేదించగల సమర్థులు ఉన్నారు. కాగా వైన్స్ దుకాణాల్లో ప్రస్తుతం బ్రాండెడ్ గల అధిక ధర మద్యాన్ని సదరు బాటిళ్లనుండి సగానికి పైగా మద్యాన్ని వెలికితీసి వాటిని తక్కువ ధర కలిగిన ఛీప్‌లిక్కర్ మద్యంతో నింపి యధాతథంగా అమ్మకాలు కొనసాగిస్తున్నారని స్థానిక మద్యంప్రియులు ఆరోపిస్తున్నారు. ఈ తంతును విజయవంతంగా చేయడానికి వైన్స్ వేళలు ముగిసిన అనంతరం ఈ విషయంలో ఏళ్ళ తరబడి నైపుణ్యం కలిగిన వ్యక్తులను తీసుకువచ్చి రోజువారిగా ఖర్చులను ఇవ్వడమే కాకుండా ఇతర సదుపాలను కూడా సమకూర్చి వారి నుండి ఈ అక్రమ మద్యం కల్తీ తయారీని కొనసాగిస్తుండటం పలువురు గమనించడంతో మండల వ్యాప్తంగా పెద్ద అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇదంతా సంబంధిత ఎక్సైజ్ ప్రధాన అధికారి కనుసన్నల్లోనే జరుగుతుందని ఏకంగా కొందరు వైన్స్ నిర్వాహకులే బాహాటంగా చెపుతుంటం గమనార్హం. ఇదే కాకుండా మండలంలో లెక్కకు మించిన బెల్ట్‌షాపులు కొనసాగుతూ వైన్స్‌లల్లో అందుబాటులో ఉండని మద్యాన్ని, బీర్లను వారి ద్వారా అమ్మకాలు జరుపుతుండటంతో అ విషయం మండలంలో సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. మార్కెట్‌లో అత్యధిక కొనుగోళ్లు చేస్తున్న మద్యాన్ని, బీర్లను వినియోగదార్లకు అందుబాటులో ఉంచకుండా వీటిని బెల్ట్‌షాపుల నిర్వాహకులకు క్వార్టర్‌లను, బీర్ బాటిల్‌లను సరఫరా చేయడంతో వారు అదనంగా ఒక్కో క్వార్టర్, బీర్‌బాటిల్‌పై 30రూపాయల నుండి 50 మద్యం ప్రియులనుండి వసూలు చేసి వీటిని వైన్స్ యజమానులకు బెల్ట్ నిర్వాహకులు, ఎక్సైజ్ అధికారులు వాటాలుగా పంచుకుంటున్నారని తద్వారా రోజుకు వేలది రూపాయలు ఈ వ్యాపారం ద్వారా అక్రమార్జనకు పాల్పడుతున్నట్లు తేటతెల్లమవుతుందని పలువురు స్పష్టం చేస్తున్నారు. మండల వ్యాప్తంగా ఉంత పెద్ద ఎత్తున బెల్టుషాపులు నడుస్తున్నా, వైన్స్‌లల్లో లెక్కలేనన్ని అక్రమాలు జరుగుతున్నా సంబంధిత ఎక్సైజ్ అధికారులు పట్టించుకోకపోవడంతో అధికారులపై స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి ఈ అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## భవిష్యత్తులో బీసీలదే రాజ్యాధికారం: తీన్మార్ మల్ల న్న

*హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 24 :*

భవిష్యత్తులో బీసీలదే రాజ్యాధికారం కానున్నదని, వారి ఆత్మ గౌరవాన్ని దెబ్బతీస్తే సహించేది లేదని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. ఆదివారం హాలియాలో కవయిత్రి మల్ల విగ్రహం ఏర్పాటును అడ్డుకున్న సందర్భంగా కుమ్మరి సోదరులు ఆహ్వానం మేరకు నిరసన ర్యాలీలో పాల్గొని మాట్లాడుతూ బీసీ నేతల విగ్రహాలను జెసిబి లతో తొలగిస్తే బీసీలు అంతా ఐక్యంగా కలిసి రాజకీయ పార్టీల నాయకులను కుర్చీలను కూడా కూల్చివేస్తామని హెచ్చరించారు. నల్లగొండ జిల్లాలో 12 నియోజకవర్గాలు ఉంటే కేవలం ఒక బీసీ, ఒక ఎస్సీ, ఒక ఎస్టీ ఎమ్మెల్యేలు ఉన్నారని మిగిలిన 8 మంది రెడ్లు ఎమ్మెల్యేలుగా ఉన్నారని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ఒకవైపు బీసీ కులాల అభివృద్ధికి పాటుపడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని చెబితే జానారెడ్డి దానిని అడ్డుకున్నారని గుర్తు చేశారు. బీసీలను అనగదొక్కేందుకు ఇన్ని రోజులు రాజకీయ నాయకులు చేసిన కుట్రలు ఉన్నాయో రానున్న రోజుల్లో వాళ్ళ పాప పరిహారం పోతాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ రాజ్యం రాబోతుందని భవిష్యత్తులో మనమంతా ముందుకు పోవడానికి నాంది పలకాలని పిలుపునిచ్చారు. త్వరలో సాగు నియోజకవర్గంలో పాటు నల్లగొండ ఎన్జీ కళాశాలలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తామన్నారు. హాలియా మున్సిపల్ చైర్ పర్సన్ ఒక ఆడబిడ్డ పార్వతమ్మ భర్త బాగా లేకపోతే ఆమెపై కనీసం జాలి లేకుండా ఆమెను పదవి నుంచి తొలగించారని అగ్రవర్ణంలోని ఆర్యవైశ్యులు కూడా మాతో కలిసి రావాలన్నారు. ఈడబ్ల్యూఎస్ తో బీసీలకు తీరని అన్యాయం జరిగిందన్నారు. మల్లమాంబ విగ్రహాన్ని అవమానపరిచిన మున్సిపల్ కమిషనర్ను వెంటనే సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీసీ నాయకులు కుమ్మర సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాలకృష్ణ, వట్టే జానయ్య, మహేష్, బొడ్డుపల్లి చంద్రశేఖర్, సుదర్శన్, పొదిలి శ్రీనివాస్, నల్లగొండ సుధాకర్, తండు సైదులు, అర్జున్, కోట్ల వాసు తదితరులు పాల్గొన్నారు.

